
epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 18 సంచిక : 377 | 24-03-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

- మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం
- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు
- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ
- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్
- గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్
- శానమండలిలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

2 లో..



ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు.





## ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

### యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు

### లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి

పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు.

వార్త 2లో

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

### ఆరోగ్యశ్రీని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచాం

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. సీపెక్ సర్వే ప్రకారం రూ. 5 లక్షల బీమా ఆయా కుటుంబాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు.



వార్త 2లో

## ఆరు గ్యారెటీలకు చట్టబద్ధత

### అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లుకు బిఆర్ఎస్ నోటీసు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రైవేటు బిల్లు ప్రతిపాదించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శికి నోటీసులు ఇచ్చారు. అంతేకాకుండా బిల్లు ప్రతిని సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు అందజేశారు. బిల్లును ఈ సమావేశాల్లోనే అనుమతించాలని కోరారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు సంబంధించిన నోటీసును స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలు అందజేశారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుతో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే అవకాశం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు. అత్యంత కీలకమైన ఈ బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెట్ట డానికి అనుమతించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌తో పాటు అసెంబ్లీ సెక్రటరీకి కూడా బిల్లుకు సంబంధించిన నోటీసులు అందజేశారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీష్‌రెడ్డి, మల్లారెడ్డి, కేపీ వివేకానందా, సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్, అనిల్ జాదవ్, మానిక్‌రావు, దాసోజ్ శ్రవణ్‌కుమార్ , శంభీపూర్ రాజు, మాదవరం కృష్ణారావు, కల్వకుంట్ల సంజయ్, కౌశిక్ రెడ్డి తదితరులున్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వ్యవహారం

### ఆర్థిక కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం

### తక్షణం కోర్టు ముందుకు రావాలని ఆదేశం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఏడాదిగా బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో ఆర్థిక కార్యదర్శి పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈరోజు అర్ధరాత్రి వరకైనా కోర్టులోనే ఉంటాము.. . ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాల్సిందేనంటూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను దిక్కరించిన ఆర్థిక కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని బాధితులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సోమవారం వారి పిటిషన్‌కు విచారణకు వచ్చింది. ఈ పిటిషన్ విచారిస్తూ సోమవారం కోర్టులో వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆర్థిక కార్యదర్శికి ఆదేశించినప్పటికీ, కోర్టుకు రాకపోవడంతో న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు.అసెంబ్లీ సమావేశాల కారణంగా కోర్టుకు హాజరు కాలేకపోయారని ప్రభుత్వం తరపు న్యాయవాది సమాధానమిచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని ముందే తెలుసు కదా. రాలేనని ముందే చెప్తే మినహాయింపు ఇచ్చేవాళ్ళం. కానీ ఈరోజు ఎంత రాత్రయినా ఆర్థిక కార్యదర్శి కోర్టులో హాజరు కావాల్సిందేనని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.



## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు.

వార్త 2లో



2

## దానం నాగేందర్ వ్యవహారంపై విచారణ

## ట్రంప్‌తో మేం చర్చలు జరపలేదు

### చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు: ఇరాన్ ప్రకటన



అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. ఇరాన్‌పై సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా, ఆ ప్రకటనను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ట్రంప్‌తో తాము ఎలాంటి చర్చలూ జరపలేదని, తమ హెచ్చరికలతోనే ఆయన వెనక్కి తగ్గారని స్పష్టం చేసింది.

వార్త 3లో

2 లో..



## రింగ్ రోడ్డుపై ప్రమాదం..

### మాగంటి గోపీనాథ్ కుమార్తెలకు గాయాలు.. పెద్ద కూతురు పరిస్థితి విషమం

2 లో..



## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేసిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు.

# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

## యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు

## లోక్‌సభలో ప్రధాని మోదీ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొ చ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷-లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

## ఆరోగ్యశ్రీని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచాం

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. సీపెక్ సర్వే ప్రకారం రూ. 5 లక్షల బీమా ఆయా కుటుంబాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దనే భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చామని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు భారీ ఆర్థిక సాయాన్ని తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు. ఉద్యోగుల భద్రతకు, వారి కుటుంబాల భరోసాకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సంకేతాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్, సింగరేణి కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక ప్రమాద బీమా పథకం కింద భారీ మొత్తాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఓర్సు సురేశ్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఉద్యోగి. ముక్తార్ బేగ్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఉద్యోగి. వీరి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున బీమా చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు.

# దానం నాగేందర్ వ్యవహారంపై విచారణ

## నోటీసులు జారీ చేసిన హైకోర్టు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇచ్చింది. బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. దానం నాగేందర్ పార్టీ మారిన వ్యవహారంలో స్పీకర్ తీర్పును కొట్టివేయాలని ఏలేటి పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన దానం నాగేందర్.. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశారని న్యాయస్థానం దృష్టికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీసుకొచ్చారు. ఇతర పార్టీ నుంచి నామినేషన్ వేసిన రోజు నుంచే ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా కర్ణాటక, బిహార్‌లో ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన ప్రస్తావించారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని దానం నాగేందర్‌తో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

## మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం

## నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు

## రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ

## ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్

## గుడ్ గవర్నెన్స్ కాదు...

## మాది స్మార్ట్ గవర్నెన్స్

## శాసనమండలిలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ



ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి. సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే ఢిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

## రైతుబంధును 15 వేలు అని,12వేలకు కుదింపు

## బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?

## బడ్జెట్‌పై చర్చలె బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. ‘ మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బడ్జెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గింటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బడ్జెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ.. రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.’మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌లలో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బడ్జెట్‌లో చెప్పారని, ఈసారి బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాదికల్లా రూ.12 వేల కోట్లు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 34 వేల కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయాన్ని రూ.46 వేల కోట్లకు ఎట్లా పెంచుతారని, ఊరూరుకు బార్లు ఓపెన్ చేస్తారా..? అని నిలదీశారు. దాంతో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కలుగజేసుకుని కాంగ్రెస్ హయాంలో రూ.12 వేల కోట్లుగా ఎక్సైజ్ ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.36 వేల కోట్లు పెంచిందని అన్నారు. జూపల్లి కలుగజేసుకోవడంపై హరీష్‌రావు అసహనం వ్యక్తంచేశారు. తన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కగారు సమాధానం చెప్పాలని అన్నారు. తాను బడ్జెట్‌పై ప్రశ్నలు అడుగుతున్నానని, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన సబ్జెక్టుపై కాదని చెప్పారు. ఈ సందర్భంగా తలసాని జోక్యం చేసుకుని ప్రభుత్వ తీరును విమర్శించారు.

# మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

## క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్

**హైదరాబాద్,**

క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టా÷-గ్గ౦÷ట్ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు.

# రింగ్ రోడ్డుపై ప్రమాదం..

## మాగంటి గోపీనాథ్ కుమార్తెలకు గాయాలు..

## పెద్ద కూతురు పరిస్థితి విషమం

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో జూబ్లీహిల్స్ దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తెలు అక్షర (23), దిశీర (19) తీవ్రంగా గాయపడ్డారు. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ సమీపంలో రాత్రి సుమారు 8.52 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వీరితో పాటు కారులో ప్రయాణిస్తున్న అభిరామ రెడ్డి, డ్రైవర్ అరికపూడి దుర్గా సాయి కూడా గాయాలపాలయ్యారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. బాధితులు ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ కారు వేగంగా వెళుతున్న సమయంలో, ముందు వెళుతున్న ఒక డీసీఎం వాహనం టైరు అకస్మాత్తుగా ఊడిపోయింది. దీంతో ఆ వాహనం ఒక్కసారిగా రోడ్డుపై ఆగిపోవడంతో, వెనుక నుంచి వస్తున్న ఫార్చ్యూనర్ కారును డ్రైవర్ నియంత్రించలేకపోయాడు. అతివేగంగా ఉన్న కారు డీసీఎంను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి ఫార్చ్యూనర్ ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది.ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. పెద్ద కుమార్తె అక్షర పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ఆమెకు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. చిన్న కుమార్తె దిశీరకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ఈ విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసుపత్రికి చేరుకుని, అక్షర ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నార్సింగి పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు.

# ట్రంప్‌తో మేం చర్చలు జరపలేదు...

## చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు: ఇరాన్ ప్రకటన

**అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్**

అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. ఇరాన్‌పై సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా, ఆ ప్రకటనను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ట్రంప్‌తో తాము ఎలాంటి చర్చలూ జరపలేదని, తమ హెచ్చరికలతోనే ఆయన వెనక్కి తగ్గారని స్పష్టం చేసింది. చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు అని విమర్శించింది. యుద్ధ నివారణ కోసం గల్ఫ్ దేశాలు చొరవ తీసుకున్నాయని, అయితే తాము చర్చల ప్రతిపాదను తిరస్కరించామని ఇరాన్ స్పష్టం చేసింది. అసలు చొరవ తీసుకోవాల్సిందీ, యుద్ధ విరమణ ప్రతిపాదన చేయాల్సిందీ యుద్ధం ప్రారంభించిన దేశం (ఇజ్రాయెల్) అని ఇరాన్ ఉద్ఘాటించింది. ఇవాళ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు. "గత రెండు రోజులుగా ఇరాన్‌తో జరిపిన చర్చలు ఫలప్రదంగా సాగాయి. అందుకే ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, ఇతర మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని రక్షణ శాఖను ఆదేశించాను. ఈ చర్చల ఫలితాన్ని బట్టి తదుపరి చర్యలు ఉంటాయి" అని ఆయన పేర్కొన్నారు. అయితే, ట్రంప్ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే ఇరాన్ దీనిపై ఘాటుగా స్పందించింది. అమెరికాతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి సంప్రదింపులు జరగలేదని ఇరాన్ అధికారిక మీడియా వర్గాలు తేల్చిచెప్పాయి. ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ కథనం ప్రకారం.. తమ హెచ్చరికల కారణంగానే ట్రంప్ వెనక్కి తగ్గారని, తన ఓటమిని కప్పిపుచ్చుకోవడానికే చర్చల నాటకం ఆడుతున్నారని ఇరాన్ వర్గాలు ఆరోపించాయి. గతంలో విధించిన 48 గంటల గడువు ముగుస్తుండటంతో ట్రంప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఒకవైపు చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ చెబుతుండగా, మరోవైపు ఇరాన్ ఖండిస్తుండటంతో గందరగోళం నెలకొంది. మరోవైపు, ట్రంప్ ప్రకటన ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి.

# ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి -- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్షరకలం**

జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని ఎటువంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం సూర్యాపేట సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యాసంగి 2025--26 ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొని సంబంధిత అధికారులకు కీలక దిశానిర్దేశాలు చేశారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్లు, రవాణా, కాంట్రాక్టర్లు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం లక్ష్యంగా నిర్ణయించబడింది అని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ఐకేపీ , పీఏసీఎస్, మెప్మా, ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో మొత్తం 330 ధాన్యం కొనుగోలు కేంద్రాలు (పీపీసీ లు) ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి, వరి కోతలు ప్రారంభమయ్యే ప్రాంతాలకు అనుగుణంగా వెంటనే కొనుగోళు ప్రారంభించాలని ఆదేశించారు. రైతులకు సులభంగా చేరుకునే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి



గరిష్ట సౌలభ్యం కల్పించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, విశ్రాంతి ఏర్పాట్లు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. అలాగే ప్రతి కేంద్రంలో మద్దతు ధరలు, కంట్రోల్ రూమ్ నెంబర్లు, సెంటర్ ఇన్‌చార్జ్‌ల వివరాలు మరియు రైతులకు అవసరమైన సూచనలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట కోతల పురోగతిని సమీక్షిస్తూ, రైతులకు టోకెన్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తరలింపు జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. అకాల వర్షాల పరిస్థితులపై వాతావరణ శాఖ నుంచి నిరంతర సమాచారం అందించబడు తుందని, దానికి అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మరియు రైస్ మిల్లర్లు అప్రమత్తంగా వ్యవహరించి, ధాన్యం నాణ్యతను కాపాడుతూ, ఆలస్యం లేకుండా సకాలంలో మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకుని కొనుగోలు ప్రక్రియలో సహకరించాలని సూచించారు. అలాగే, ధాన్యం కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, రైతుల బ్యాంక్ ఖాతాల్లో 48 గంటల్లో చెల్లింపులు జమఅయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణా, కాంట్రాక్టర్లు తమ ఒప్పందాల ప్రకారం వాహనాలను సమయానికి అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు ఈ ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతా రామారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహనబాబు, జిల్లా మేనేజర్ (సివిల్ సప్లైస్) రాము, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీమతి శిరీష, డిసిఓ ప్రవీణ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, రవాణా శాఖ అధికారి, లీగల్ మెట్రాలజీ అధికారి, ఏసీపీలు మరియు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాగడాల ప్రదర్శన, సభలు, సమావేశాలు నిర్వహించండి.--- సిపిఎం నేతలు.

**అక్షర కలం / ఇల్లందు.**




భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక బుగ్గవాగు వద్ద గల భగత్ సింగ్ విగ్రహానికి సిపిఎం పార్టీ శ్రేణులు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం మన్యం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సభలోసీపీఎం జిల్లా నేత అబ్దుల్ నబి, సీపీఎం పార్టీ ఇల్లందు మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ గడ లాడించిన యువ కిషోరాలు, విప్లవవీరులు కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్బంగా ఇల్లందు లోని మున్సిపల్ వార్డులు, గ్రామ గ్రామాన యువకుల తో కాగడాల ప్రదర్శన, సభలు, సమావేశాలు జరపాలని పిలుపునిచ్చారు. నాటి బ్రిటిష్ ప్రభుత్వం కి వ్యతిరేకం గా దేశ స్వాతంత్ర్యశీ కోసం ఉరి కంభం ఎక్కి దేశ విముక్తి కి విప్లవ మార్గశీ లో ప్రయాణం చేసాడని, అలాంటి దేశాభక్తుల ను యువత ఆదర్శం గా తీసుకోవాలని, సామ్రాజ్యవాదానికి,మతోన్మాదాన్ని వ్యతిరేకం గా పోరాడాలని, అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్ పై దాడులని వ్యతిరేకించాలని, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశం కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఎం నాయకులు తాళ్లూరి కృష్ణ, షేక్ ఖాదర్, మాదారపు వెంకటేశ్వర్లు,ఆర్బిజే రాజు, నాగరాజు,శ్రీనివాస్,హుస్సేన్,వెంకన్న, గోబ్రియ, యాకుబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

**అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు-గణేష్ తంగరాజు**

**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన విజయపురి టౌన్ స్టేషన్ కు తరలించిన పోలీసులు, తెలంగాణ కాంగ్రెస్



ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కమిషన్ల పాలనను కొనసాగిస్తుండటాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన నందికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ నాయకులు గణేష్ తంగరాజు, కొమ్ము రాందాస్, ఎర్రబోయిన రాజు తదితరులను నందికొండ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికొదలి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తమ కమిషన్ల కోసం అవినీతి పాలన చేస్తున్నారని వీరికి ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**అక్షర కలం యాదగిరిగుట్ట**

పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి



అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదం అంతం తోటే భగత్ సింగ్ ఆశయ సాధన సాధ్యం

**అక్షర కలం/ కారేపల్లి:**

నిత్యం యుద్ధాలకు, ప్రపంచంపై పెత్తనం కై, మార్కెట్ల విస్తరణకై, శ్రమ దోపిడీకి కారణం అవుతూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్న సామ్రాజ్యవాదం అంతం తోటే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల ఆశయ సాధన సాధ్యం అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య( డివైఎఫ్ఐ )మాజీ జిల్లా అధ్యక్షులు కే నరేంద్ర, మాజీ నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం డివైఎఫ్ఐ – ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 84 వ వర్ధంతి సందర్భంగా కాగడాల ప్రదర్శన జరిపి సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ దాని అత్యున్నత రూపమైన సామ్రాజ్యవాదం ఉగ్రవాదం అణ్వస్త్రలు ఉన్నాయని పేరుతో ప్రస్తుతం ఇరాన్, లేబనాన్ పై చేస్తున్న యుద్ధం అంతకుముందు ఇరాక్,లిబియా, వెనుజులా పై దాడులు కేవలం ప్రపంచంపై పెత్తనం ఆయుధాలు వ్యాపారం అంతకుమించి ఆయిల్ పై ఆధిపత్యం కోసమే ఈ యుద్ధం జరుగుతున్నదని దీనికి కారణం అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రోత్సాహంతో ఇజ్రాయిల్ టెంపరీ తనం కారణంగా ప్రపంచం మూల్యం చెల్లించుకుంటున్నదని గ్యాస్ కొరత, భవిష్యత్తులో పెట్రోలు డీజిల్ కొరత ధరల పెరుగుదల సంభవించనున్నాయని ఈ ప్రభావం నిత్యవసర సరుకుల ధరలపై కూడా పడతాయని వారు విమర్శించారు. ఒక దేశ అధ్యక్షుని చంపివేసిన అక్రమంగా దాడి చేస్తున్న నోరు మెదపకుండా మౌన మోడీ లాగా వ్యవహరించడం కనీసం ఖండించకపోవడం అమెరికా సామ్రాజ్యవాదానికి భారతదేశ విదేశాంగ విధానాన్ని తాకట్టు పెట్టడమేనని విమర్శించారు. ఇరాన్ భారతనుశత్రుదేశంగా పేర్కొనకపోయినా ఇరాన్ లో 160 మంది పసి పిల్లల చావుకు కారణమైన అమెరికా ఇజ్రాయిల్ చర్యల్ని కనీసం ఖండించకపోవడం మోడీ ప్రభుత్వ అమానవీయుతకు నిదర్శనమని తెలిపారు. ప్రపంచ పెత్తనం కోసం జరుగుతున్న ఈ యుద్ధంలో ఇరాన్ కు వ్యతిరేకంగా ఓటు వేయడం యుద్ధాన్ని సమర్థించడమేనని ఇది భారతదేశ గత విదేశాంగ విధానానికి ప్రస్తుత విదేశాంగ విధానానికి ఉన్న తేడా అని ఇది



సమర్ధనీయం కాదని అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న యుద్ధ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల నిజమైన నివాళి అని ప్రజలంతా యుద్ధం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అనే నినాదంతో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో రైతు సంఘం డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆధర్ల వినయ్ కుమార్, జిల్లా నాయకులు వజ్జా రామారావు,ముండ్ల ఏకాంబరం, యువజన నాయకులు అన్నారపు కృష్ణ, పోడు భూముల సంఘం నాయకులు పాసిని నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ఆధర్ల గౌతం, లచ్చయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరుమడ్ల గ్రామంలో పశువులకు టీకాలు, సి.సి. రోడ్డు పనుల ప్రారంభం

**అక్షరకలం చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో



సోమవారం రెండు ముఖ్య కార్యక్రమాలు నిర్వహించారు. పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని 63 గేదెలు, 39 ఆవులకు ఉచితంగా టీకాలు వేశారు. ప్రమాదకరమైన గాలికుంటు వ్యాధి నుండి పశువులను రక్షించుకోవడానికి ప్రతి రైతు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సర్పంచ్, పశువైద్యాధికారి డా. అమరేందర్ కోరారు. గ్రామాభివృద్ధిలో భాగంగా నూతన



సి.సి. రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం ప్రారంభించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సహకారంతో ఈ నిధులు సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పశువైద్య సిబ్బంది, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, పాల్గొన్నారు.

## ఎన్‌జి కళాశాల అధ్యాపకుడు గుండె పోటుతో మృతి

**అక్షరకలం నల్గొండ**

నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగంలో అతిథి అధ్యాపకునిగా పనిచేస్తోన్న గొడుగు గోవర్ధనగిరి సోమవారం గుండె పోటుతో మృతి చెందినట్లు ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. గత సోమవారం ఉదయం గుండెపోటు రావడంతో హుటాహుటిన హైదరాబాద్, జూబ్లీ హిల్స్ అపోలో




హాస్పిటల్ కు తరలించారని అక్కడ ఆపరేషన్ చేసినా మళ్ళీ గుండెపోటు రావడంతో తుది శ్వాస విడిచారని తెలిపారు. జిల్లాలోని అడవి దేవుల పల్లి గ్రామానికి చెందిన గోవర్ధనగిరి గత ఎనిమిదేళ్లుగా ఎన్ జి కళాశాల తెలుగు విభాగంలో అతిథి అధ్యాపకునిగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఎంతో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేసే గోవర్ధనగిరి మరణం కళాశాలకు తీరని లోటని తెలిపారు. ఈయనకు భార్య అలివేలు, కుమారుడు యశ్వంత్, కుమార్తె ఉన్నారని తెలిపారు. గోవర్ధనగిరి మృతి పట్ల వైస్ ప్రిన్సిపాల్ డా. రవి కుమార్, పరీక్షల నియంత్రణాధికారి డా. డి. మునిస్వామి, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, అధ్యాపకులు డా. బట్టు కిరీటం, డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, డా, ప్రసన్న కుమార్, డా. అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, నాగరాజు, శివరాణి, భాగ్యలక్ష్మి, డా. మల్లేశం, కోటయ్య, జాజుల దినేష్, తెలుగు విభాగం అధ్యాపకులు డా. టి. సైదులు, డా. వాస భూపాల్, ప్రభాకర్, లింగస్వామి, శ్రవణ్ కుమార్, వనజ, హిందీ అధ్యాపకులు నాజియా, ఉర్దూ అధ్యాపకులు నస్రీన్ తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.


## ఉపకాల్వలు పూర్తిచేసి రైతులను ఆదుకోండి..

### – చెరువుకుంటలను పునరుద్ధరించండి

### – అసెంబ్లీలో గలమెత్తిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

**దుబ్బాక, మార్చి 24:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కొండపోచమ్మ మల్లన్న సాగర్ ప్రాజెక్టులు నిర్మించుకోవడంతోపాటు నీళ్లు తీసుకోవడం జరిగిందని, ఉపకాల్వలు లేకపోవడంతో రైతులకు సాగునీటి గోస ఏర్పడుతుందని, వెంటనే ఉప కాల్వలు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం
అసెంబ్లీ సమావేశంలో సాగునీటి రంగం పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కు మల్లన్నసాగర్ కొండపోచమ్మ ద్వారా సాగునీళ్లు అందుతాయన్నారు. గత ప్రభుత్వం లోనే ప్రధాన కాలువలు పూర్తి అయినప్పటికీ ఉపకాల్వలు పూర్తి కాకపోవడంతో రైతులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సాగునీటి సమస్యలు కూడా ఎదురవుతున్నాయన్నారు. గతంలో తక్కువ నష్టపరిహారం ఉండడంతో రైతులు అంగీకరించకపోవడంతో కోర్టులో డిపాజిట్ చేయడం జరిగిందని, ప్రభుత్వం చొరవ చూపి పెరిగిన రిజిస్ట్రేషన్ వేల్యూ ప్రకారం వారికి నష్ట పరిహారం అందిస్తే వారు ముందుకు రావడం జరుగుతుందన్నారు. కోర్టు కేసులు,భూసేకరణ,నష్ట పరిహారం సమస్యలు త్వరగా పరిష్కరించి నిర్మాణం పూర్తి చేయాలని ఆయన కోరారు. అలాగే ఇర్కోడు ఎత్తిపోతల పథకం కు నిధులున్నా పనులు పూర్తి చేయకపోవడంతో రైతులకు అన్యాయం జరుగుతుందని, వెంటనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపాలని ఆయన కోరారు. అలాగే కాలువలలో పూడిక తీత కోసం నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువు కుంటలను పునరుదించడం జరిగిందని, గత మూడు నాలుగు సంవత్సరాలుగా పనులు జరగకపోవడంతో పిచ్చి మొక్కలతో చెరువు కుంటలు నిండిపోయాయని, వెంటనే నిధులు మంజూరు చేసి చెరువుకుంటలు బాగు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# నిధుల మళ్లింపుపై సర్పంచుల ధర్నా

## మెటీరియల్ కంపోనెంట్ నిధులు ఇవ్వాలని డిమాండ్

ఆత్మకూరు (ఎం)అక్షర కలం





యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ (ఉపాధి హామీ పథకం) కింద గ్రామలలో లేబర్ కంపోనెంట్ ద్వారా దాదాపు రూ.50 లక్షల పనులు కూలీల చేత పూర్తి చేయించినప్పటికీ, సంబంధిత మెటీరియల్ కంపోనెంట్ నిధులు మంజూరు కాకపోవడం సర్పంచులు ఆగ్రహానికి దారితీసింది. బిఆర్ఎస్, బిజెపి సర్పంచులు, నాయకులు ఎంపీడీవో కార్యాలయం ముందు బైటఇంచి ధర్నా నిర్వహించారు.పలువురు సర్పంచులు తెలిపిన వివరాల ప్రకారం,ఈ పనులకు అనుగుణంగా 40 శాతం మెటీరియల్ కంపోనెంట్ కింద సుమారు ఒకొక్క గ్రామానికి రూ.20 నుండి 30 లక్షల నిధులు విడుదల కావాల్సి ఉంది. అయితే, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ తమ ప్రభావంతో జిల్లా అధికారులపై ఒత్తిడి తెచ్చి బిఆర్ఎస్,బిజెపి సర్పంచులు ఉన్న గ్రామానికి రావాల్సిన నిధులను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉన్న గ్రామాలకు మళ్లించడం జరిగింది. దీంతో గ్రామ అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని, ముఖ్యంగా సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వంటి కీలక పనులు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,మా గ్రామానికి కేటాయించాల్సిన 40 శాతం మెటీరియల్ కంపోనెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్, సుంకరి మంజుల పరుశురాం, గడ్డం ముత్తమ్మ,ఎరుకల యతిశ్వర్ గౌడ్, కొంగరి యాదగిరి, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిసు చందర్ గౌడ్ బీజేపీ రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి,యాస ఇంద్రారెడ్డి,భాషబోయిన ఉప్పలయ్య,కంభోజు భానుప్రకాష్,కోరె బిక్షపతి పంజాల వెంకటేష్ ,దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, సోమరాజు, కొల సత్తయ్య గౌడ్,బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశినాథ్ బండారి సత్యనారాయణ, సోలిపురం అరుణ, నాతి రాజు గౌడ్,ఎరుకల స్వామి,ఎలందర్,గడ్డం సతీష్,గడ్డం అశోక్, యాటమధు బొక్క వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం...

# ఇజ్రాయెల్ అణ్వస్త్రదాడి చేసేనా?

**అంతర్జాతీయ చర్చలలో కొద్ది రోజులుగా ఆందోళనకరమైన మాట ఒకటి వినవస్తున్నది. ఇరాన్‌పై మూడు వారాల యుద్ధంలో ఏ ఒక్క లక్ష్యాన్నీ సాధించలేకపోయిన ఇజ్రాయెల్, రాగల వారాలలో కూడా అందుకు అవకాశాలు కనిపించని స్థితిలో చివరకు అణ్వస్త్ర ప్రయోగం 'చేసినా చేయవచ్చు'నని. ఈ మాటలు మొదటి 12 రోజుల యుద్ధం జరిగినాక నెమ్మదిగా మొదలై, క్రమంగా పెరుగుతున్నాయి. మామూలుగానైతే ఇంత తీవ్రమైన ఊహాగానాలకు విలువ ఉండకూడదు. కాని, ఆ పని 'జరిగినా జరవచ్చు'నని అనుమానించే నిపుణుల సంఖ్య పెరుగుతుండటానికి ఏకైక కారణం ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహూ-స్వభావం. పాలస్తీనాపట్ల, మొత్తం పశ్చిమాసియాపట్ల, ఇరాన్‌పట్ల ఇజ్రాయెల్ మౌలిక విధానాలు మొదటినుంచి తెలిసినవే. కాని నెతన్యాహూ విధానాలేగాక, వ్యక్తిగత స్వభావం అతి ప్రమాదకరమైనది. అందుకు ప్రత్యక్ష సాక్షంగా గాజా మారణకాండ ప్రపంచం కళ్లముందు నిలుస్తున్నది. నెతన్యాహూ ఎందుకైనా తెగించవచ్చుననే భయం మెల్లమెల్లగా మొదలవుతున్నది అందువల్లనే.**


స్థానిక కళాకారుల ఉత్పత్తులు ఎడిటోరియల్ వార్తలు వాస్తవానికి ఇరాన్‌పై ప్రస్తుత యుద్ధ నిర్ణయంగాని, ఇంకా చెప్పాలంటే నిరుడు జూన్‌లో జరిపిన దాడులుగాని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తనంతటతాను చొరవ చేసి తీసుకున్నవి కావన్నది ప్రపంచానికి ఈసరికి స్పష్టమైంది. ట్రంప్ అంతిమ లక్ష్యాలు ఏవైనా ఆయన చేస్తుందినది మాత్రం మధ్యవర్తి దేశాల ద్వారా ఇరాన్‌తో చర్చలు. ఇరాన్ నిరుడు జూన్ సమయంలోగాని, ఇపుడు గాని కొన్ని ముఖ్యమైన రాజీలకు సిద్ధపడిందన్నది కూడా తెలిసిన విషయమే. కాని ఎపుడు కూడా రాజీ ఇష్టం లేనిది నెతన్యాహూకు మాత్రమే. అమెరికా లక్ష్యాలు వేరు, తన లక్ష్యాలు వేరు. కనుక, చర్చలకు, రాజీలకు గతంలోవలెనే ఈసారి కూడా భంగం కలిగించబూనారు. ఆయన లక్ష్యాలు ఒకవేళ ఏదో రూపంలో పాలస్తీనా ఏర్పాటుకు అమెరికా అంగీకరించినా అది ఎట్టి పరిస్థితులలో నెరవేర నివ్వకపోవటం; గాజా, వెస్ట్ బ్యాంక్‌లతోపాటు సిరియా, జోర్డాన్, లెబనాన్‌లలోని భూభాగాలు ఆక్రమించి గ్రేటర్ ఇజ్రాయెల్ ఆవిష్కారం; ఇరాన్‌ను భిన్నాభిన్నం చేసి అరాచకంగా మార్చి, అక్కడ తమ అనుకూలురు అధికారానికి వచ్చేట్లు చూడటం. రాజకీయాలకు డ్రగ్స్ పంకిలం.. పార్టీ పెద్దల ఉదాసీనం పశ్చిమాసియాలో అమెరికా ప్రయోజనాలకు ఇజ్రాయెల్ అతి కీలకమన్నది అక్కడి అధ్యక్షులు మొదటి నుంచి స్వయంగా చెప్పేమాట. గత సంవత్సరం చివరిలో ట్రంప్ ప్రకటించిన 'జాతీయ భద్రతా వ్యూహ పత్రం' లోనూ ఆ విషయం తిరిగి ప్రకటించారు. కాని రెండు విషయాలు గుర్తించాలి. పశ్చిమాసియాలో గాని, ఇరాన్ విషయమై గాని అమెరికా, ఇజ్రాయెల్‌ల లక్ష్యాలు పూర్తిగా ఒకటి కావు. అమెరికాకు కావలసింది ఆధిపత్యం, చమురు. ఇజ్రాయెల్ కోరుకునేది ఏమిటో పైన చూసాము. పోతే, తమతమ లక్ష్యాల సాధనకు ఇరువురు అనుసరించే విధానాలు, పద్ధతులలో కొన్ని పోలికలు, కొన్ని తేడాలు ఉన్నాయి. అది కూడా పైన చూసాము. అమెరికా పని దౌత్యమార్గంలో వత్తిడులు, ఆర్థికంగా దెబ్బతీయటం, సైనికంగా బెదిరించటం, చివరకు సామంత రాజ్యంగా మార్చుకోవటం. ఇజ్రాయెల్‌కు ఇవి అక్కరలేదు. ఈ పద్ధతులతోనూ పని లేదు. వారి ఏకైక లక్ష్యం, పద్ధతులూ పైన చెప్పుకున్నవి మాత్రమే. అందుకు తమ శక్తి చాలదు గనుక అమెరికాను, వీలైనంతవరకు యూరోపియన్ దేశాలను తోడు చేసుకోవాలి. అందుకు యథాతథంగా వారి విధానాలు కూడా సానుకూలమన్నది అట్లుంచి, దానికి అదనంగా ఇరాన్ అణ్వస్త్రాలంటూ, టెర్రిరిజం అంటూ, మరొకటి అంటూ నిజాలూ, అబద్ధాలు ప్రచారం చేయటం, అమెరికా, యూరప్‌లలోని బలమైన యూదు లాబీల ద్వారా ప్రభావితం చేయటం వంటివి సాగించాలి. ఇదంతా వాస్తవంగా జరుగుతూ వస్తున్నదే తప్ప ఊహాగానం ఎంత మాత్రం కాదు. అంతెందుకు నిరుడు జూన్‌లో గాని, ఇపుడు గాని దాడులకోసం ట్రంప్‌ను ముగ్గులోకి దింపింది నెతన్యాహూయేనని అమెరికా విదేశాంగ మంత్రి రూబియో తదితర ఉన్నతస్థాయి అధికారులే స్వయంగా వెల్లడించారు. అందువల్లనే అమెరికా, ఇరాన్ చర్చలు ఒమన్ మధ్యవర్తిత్వం ద్వారా దాదాపు చివరకు వచ్చిన దశలో ఇజ్రాయెల్ పన్నుగడల కారణంగా భంగపడి యుద్ధం మొదలైంది. యుద్ధం ఆరంభించింది ఇజ్రాయెల్ అని, అందుకు ఇరాన్ ఎదురుదాడులు పశ్చిమాసియాలోని తమ స్థావరాలపై కూడా జరగగలవని భావించి, ఆ ప్రకారం ఇరాన్ కూడా హెచ్చరించినందున, తాము యుద్ధంలోకి రావలసివచ్చిందన్నది కూడా రూబియో చెప్పిన మాటే. ప్రస్తుతానికి కనిపిస్తున్న చిత్రం ఇది. ఇవన్నీ ఇట్లుంచి అణ్వస్త్ర ప్రయోగం విషయానికి వద్దాము. ఇరాన్‌ను వెనిజులా వలెనే భయపెట్టి లొంగ దీసేందుకు వారాల తరబడి భారీ ఎత్తున సైనిక సన్నాహాలు చేసినప్పటికీ ఇరాన్ ధిక్కరించి నిలవటం అమెరికా, ఇజ్రాయెల్‌లకు కొరుకుడు పడనిది అయింది. అయితే కొన్ని కథనాలు సూచిస్తున్న ప్రకారం, చర్చలలో తమను మరిన్ని షరతులకు అంగీకరింపజేసేందుకు సైనిక సన్నాహాల వత్తిడి (వెనిజులా సందర్భంలోవలె) జరుగుతున్నది తప్ప నిజంగా దాడులు జరగకపోవచ్చునని ఇరాన్ నాయకత్వం భావించిందేమో తెలియదు. ఆ వివరాలు ఎట్లున్నా, చివరకు ఫిబ్రవరి 28న ఆకస్మికంగా మొదట ఇజ్రాయెల్, ఆ వెంటనే అమెరికా దాడులు ప్రారంభించాయి. తమ యుద్ధ లక్షాలపై ట్రంప్ ఒక వీడియో విడుదల చేసారు. తొలి దాడులలో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్న ఇరాన్ అంతలోనే తేరుకుని ఎదురు యుద్ధం ప్రారంభించింది.



## బెస్ట్ అవైలెబుల్ స్కీమ్ కోసం ధరఖాస్తులు

### ---జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి సాహితీ

యాదాద్రి భువనగిరి అక్షర కలం




యాదాద్రి భువనగిరి జిల్లా లోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు బెస్ట్ అవైలెబుల్ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి (ఇంచార్జ్ )పరాంకుశం సాహితీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతులు నడుపుచున్న ప్రైవేటు పాఠశాలల వారు యస్.సి. విద్యార్థినీ/విద్యార్థులకు బెస్ట్ అవైలెబుల్ స్కీమ్ క్రింద 2026-27 సంవత్సరమునకు, 1వ తరగతి (డే స్కాలర్) 5వ తరగతి (రెసిడెన్షియల్) ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చేర్చుటకు గాను ఆసక్తిగల పాఠశాలల యాజమాన్యాలు ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ పాఠశాలలు ఈ దిగువ పేర్కొనిన నియమాలకు లోబడి ఉండాలని ఆమె అన్నారు నిబంధనలు ఇవే..పాఠశాల ప్రారంభం నుండి ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండాలి గత 5 సంవత్సరముల నుండి 10వ తరగతి యందు 90శాతం పైన ఉత్తీర్ణులు అయి ఉండాలి, అందులో 50శాతం ప్రధమ శ్రేణి యందు ఉత్తీర్ణత కలిగి ఉండాలి. పాఠశాలలో అన్ని వసతులు కలిగి ఉండాలి, అన్ని మౌళిక సదుపాయాలు కలిగి ఉండాలి (స్కూల్ మరియు హాస్టల్ బిల్డింగ్ మ్యాప్, ఫోటోలు జతపర్చవలెను) పాఠశాలల యాజమాన్యం వారి ఫీజుల వివరములతో సమర్పించాలి.పాఠశాలలో పని చేసే బోధనా మరియు బోధనేతర సిబ్బంది నియామకం ప్రభుత్వ నియమావళి ప్రకారం ఉండాలి.

**పాఠశాల సొంత భవనము కలిగి ఉండాలి.**

అర్హులైన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్ యస్ 17, జిల్లా కలెక్టరేట్, రాయగిరి (భువనగిరి) లో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ ప్రభుత్వ విప్ లు

అక్షరకలం ఆలేరు



సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులను విడుదల చేశారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో మీట నొక్కి నిధులను విడుదల చేశారు. రైతుల ఖాతాల్లో నిధులు జమకావడం తో రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. 45 రోజుల్లోగా 9 వేల కోట్ల రూపాయలు రైతులందరి ఖాతాల్లో నిధులు చేరిపోతాయని ప్రకటించడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ లు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బాలు నాయక్, చింతకుంట విజయరామనారావు, యాన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశం, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ బడ్జెట్ తో ప్రజలకు వంచన

### -- మిర్యాలగూడలో బిఆర్ఎస్ నేతల ధ్వజం

అక్షరకలం మిర్యాలగూడ




తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ అని, ఇది ప్రజలను మోసం చేసే "వంచన బడ్జెట్" అని బిఆర్ఎస్ అనుబంధ విభాగాల నేతలు విమర్శించారు. సోమవారం మిర్యాలగూడలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, నాగార్జున చారి, చిట్టిబాబు నాయక్, మగ్దుం పాషా తదితరులు మాట్లాడారు. ?రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తామన్న హామీని బడ్జెట్‌లో విస్మరించారని, రుణమాఫీకి అరకొర నిధులే కేటాయించారని మండిపడ్డారు. దళిత బంధు పథకాన్ని అటకెక్కించి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. బీసీ కార్పొరేషన్ రుణాలకు నిధులు కోత విధించారని, మైనారిటీల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. ?ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బడ్జెట్‌లో వాటికి తగిన నిధులు కేటాయించకుండా ప్రజలను మభ్యపెడుతోందని వారు ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### మున్సిపల్ చైర్మెన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి

యాదాద్రి భువనగిరి అక్షర కలం



భువనగిరి పట్టణంలోని వివిధ దేవాలయాల్లో ఈనెల 27న నిర్వహించే శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ సూచించారు. సోమవారం పట్టణంలోని పలు దేవాలయాలను సందర్శించి, శ్రీరామ నవమి ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ పట్టణంలోని దేవాలయాల వద్ద ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని దేవాలయాల వద్ద అవసరమగు తాగునీరు, చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంట మున్సిపల్ అధికారులు , మున్సిపల్ వార్డు సభ్యులు పచ్చల జగన్మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బబ్లూ , కూర శివకుమార్, వడిచర్ల శరత్, రామాంజనేయులు, తాడెం రాజశేఖర్, పాల్గొన్నారు.



## దేశం కోసం బలిదానం చేసిన వీరుల త్యాగాలు మరవలేనివి

మందమర్రి, మార్చి 23 అక్షర కలం ప్రతినిధి:

దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా విడిచారని, దేశం కోసం బలిదానం చేసిన వీరుల త్యాగాలు మరువలేనివని పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాండ్ల సంజీవ్, కడారి శ్రీధర్, భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం అధ్యక్షుడు అక్బర్ ఖాన్, వ్యవస్థాపకులు అనిల్ భగత్ లు తెలిపారు. భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతిని పురస్కరించుకొని వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు ముఖ్య అతిథులుగా హాజరై, రెవల్యూషన్ సంఘం అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, వ్యవస్థాపకులు అనిల్ భగత్ లతో కలిసి రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ ల చిత్రపటాలకు పూల మాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు మాట్లాడుతూ, పట్టణానికి చెందిన భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం దశాబ్దన్నర కాలంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం సంఘం నాయకులు అనిల్ భగత్, అక్బర్ ఖాన్ లు మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అంటే పోరాట స్ఫూర్తి అని తెలిపారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వీరులు మరణించి వందేళ్లు కావస్తున్నా దేశ యువతరం నేటికి సజీవంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బూర్ల రాజ్ కుమార్, జక్కుల శ్రీనివాస్, జీడి సారంగం, ఎండి జుబేర్, జిలకర సంపత్, మండల రాజు, గడ్డం కృష్ణకాంత్, డిజె చొప్పదండి స్వామి, దూడపాక శ్రీనాథ్, మర్రి మహేష్, బాబా, వెంకటేష్ లు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## వెస్టిండీస్ ఔట్ !

ఇటీవల టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ మెగా టోర్నీ ముగిసిన వెంటనే వన్డే క్రికెట్ సందడి మొదలైంది. బంగ్లాదేశ్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో బంగ్లా పులులు అద్భుత ప్రదర్శన చేశాయి. నిర్ణయాత్మకమైన చివరి వన్డేలో 11 పరుగుల తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 2–1తో సొంతం చేసుకున్నాయి. ఈ గెలుపు బంగ్లాదేశ్ ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా, 2027 వరల్డ్ కప్ క్వాలిఫికేషన్ రేసులో ఆ జట్టును ముందు వరుసలో నిలబెట్టింది.బంగ్లాదేశ్ సాధించిన ఈ విజయంతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, బంగ్లాదేశ్ 10వ స్థానం నుంచి 9వ స్థానానికి ఎగబాకగా, వెస్టిండీస్ జట్టు 9 నుంచి 10వ స్థానానికి పడిపోయింది. 2027 వన్డే ప్రపంచకనప్‌కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆతిథ్యం ఇస్తున్నాయి. ఆతిథ్య దేశాలుగా ఈ రెండు జట్లు నేరుగా అర్హత సాధించగా, మిగిలిన ఎనిమిది జట్లు ర్యాంకింగ్స్ ఆధారంగానే ప్రవేశిస్తాయి.వెస్టిండీస్ జట్టు 2027 ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించాలంటే టాప్–10లో కొనసాగడం తప్పనిసరి. కానీ, ప్రస్తుతం బంగ్లాదేశ్ జోరు చూస్తుంటే కరేబియన్ జట్టుకు కష్టాలు తప్పేలా లేవు. రాబోయే వన్డే మ్యాచుల్లో వెస్టిండీస్ ఓడిపోతే, ఆ జట్టు క్వాలిఫికేషన్ రేసు నుంచి పూర్తిగా తప్పుకోవాల్సి వస్తుంది.

# మ్యాచ్ విన్నర్లను తయారు చేస్తున్నారు: కైఫ్




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సపోర్ట్ స్టాఫ్‌పై ఆ జట్టు మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఆర్‌సీబీలో కొత్త శకం మొదలైందని, అక్కడ ఆటగాళ్లను కాకుండా మ్యాచ్ విన్నర్లను తయారు చేస్తున్నారని తెలిపాడు. జట్టులోని ప్రతి ఆటగాడితో ఫలితాన్ని రాబడుతున్నారని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా మార్చి 28 ఈ మ్యాచ్ జరగనుంది. అప్‌కమింగ్ సీజన్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మహమ్మద్ కైఫ్ ఆర్‌సీబీ జట్టును విశ్లేషించాడు. రూ.7 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకటేశ్ అయ్యర్‌ను ఏ స్థానంలో ఆడిస్తారో అర్థం కావడం లేదని, అతని కోసం దేవదత్ పడిక్కల్‌ను పక్కనపెడుతారా? అనేది చూడాలన్నాడు.

'బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం పిచ్.. బంతి బ్యాట్ మీదకు వచ్చేలా ఆడేవారికి, షాట్ మేకింగ్‌ను ఇష్టపడేవారికి, ఫాస్ట్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే బ్యాటర్లకు బాగా సహకరిస్తుంది. వెంకటేష్ అయ్యర్ వేగంగా వచ్చే బంతులను ఆడేందుకు ఇష్టపడతాడు. ప్రస్తుతం ఆర్‌సీబీ తుది జట్టులో తీవ్రమైన పోటీ ఉంది. వెంకటేష్ అయ్యర్‌ను ఏ స్థానంలో ఆడిస్తారో నాకు తెలియదు. గత సీజన్‌లో దేవదత్ పడిక్కల్ చాలా బాగా రాణించాడు. పడిక్కల్, రజత్ పాటిదార్, విరాట్ కోహ్లితో పాటు కోచ్‌ల గురించి మాట్లాడితే.. వారు జట్టులో ఒక అద్భుతమైన వాతావరణాన్ని సృష్టించారు. టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్ వంటి ఆటగాళ్లకు నిర్దిష్టమైన పాత్రలను అప్పగించారు. వారు కూడా మేనేజ్‌మెంట్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. తమ అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు. ఆర్‌సీబీ కోచ్‌లు ఇప్పుడు కొత్త ఆటగాళ్లను తయారు చేస్తున్నారు. అదే ఆ జట్టులో కనిపిస్తున్న ప్రధాన మార్పు. ప్రధాన బౌలర్ హాజెల్ వుడ్ అందుబాటులో లేకపోవడం వల్ల ఆరంభంలో ఆర్‌సీబీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. కానీ ప్రస్తుత కోచింగ్ స్టాఫ్ ఎవరిని జట్టులోకి తీసుకువచ్చినా వారి నుంచి ఆశించిన ఫలితాన్ని రాబడుతున్నారు. గత సీజన్‌లో ఆరు, ఏడు సార్లు ప్రత్యర్థి జట్లను 150 పరుగుల లోపే కట్టడి చేశారు. ఇలా గతంలో ఎన్నడూ జరగలేదు. సుయాష్ వంటి ఆటగాడికి పెద్దగా అనుభవం లేకపోయినా.. అతని నుంచి మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు రాబట్టారు. కృనాల్ పాండ్యా తన బౌలింగ్‌తో మ్యాచ్‌లు గెలిపించాడు. రీప్లేస్‌మెంట్‌గా ఎవరు వచ్చినా వారి నుంచి అత్యుత్తమ ప్రదర్శన రాబడుతున్నారు. ఆటగాళ్లు తమ సామర్థ్యానికి మించి రాణించేలా ఆర్‌సీబీ కోచ్‌లు ప్రోత్సహిస్తున్నారు.ఆర్‌సీబీ ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగాల్సి ఉంటుంది. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను ఆడించాలనుకుంటే ఒక పేసర్‌ను వదులుకోవాల్సి వస్తుంది. ఎందుకంటే లివింగ్ స్టోన్ వంటి ఆల్‌రౌండర్‌ను ఆర్‌సీబీ వదిలేసింది. కాబట్టి ఆరంభంలో కృనాల్, సుయాష్ మాత్రమే తుది జట్టులో ఉంటారని నేను అనుకుంటున్నా. ఈ ఇద్దరి బౌలింగ్‌లో మంచి నియంత్రణతో పాటు కచ్చితత్వం ఉంది. ఇద్దరూ తెలివైన బౌలర్లుగా మారారు. ఈసారి కూడా వారిపై చాలా బాధ్యత ఉంటుంది.జోష్ హాజెల్ వుడ్ స్థానంలో న్యూజిలాండ్ పేసర్ జాకోబ్ డఫీని ఆడించాలి.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




## నాలుగు గంటల సినిమా.. దమ్ముండాల్సిందే

రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో దర్శకుడు ఆదిత్య ధార్ తెరకెక్కించిన 'ధురంధర్ 2: ద రివెంజ్' చిత్రంపై టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రశంసల వర్షం కురిపించారు. తాజాగా ఈ సినిమా చూసిన జక్కన్న ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. నాలుగు గంటల సినిమా తీయాలంటే దమ్ముండాలని పేర్కొన్నారు. ఈ చిత్రం మొదటి భాగం కంటే స్కేల్ మరియు ఎమోషన్ పరంగా అద్భుతంగా ఉందని, తనకు 'ధురంధర్ 1' అంటే చాలా ఇష్టమని కానీ సీక్వెల్ దానిని మించిపోయిందని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ముఖ్యంగా 4 గంటల సుదీర్ఘ నిడివి ఉన్నప్పటికీ, ప్రేక్షకులను సీటు నుంచి కదలకుండా చేయడంలో దర్శకుడు ఆదిత్య ధార్ విజయం సాధించారని, ఇది ఒక గొప్ప సాహసమని రాజమౌళి కొనియాడారు. రణవీర్ సింగ్ నటనను ప్రస్తావిస్తూ, షెడ్ లో చెల్లెలితో వచ్చే సన్నివేశం ఒక 'మాస్టర్‌క్లాస్ ఇన్ యాక్టింగ్' అని, హమ్జా మరియు జస్కీరత్ పాత్రల్లో ఆయన మెస్మరైజ్ చేశారని అభినందించారు. అలాగే ఆర్. మాధవన్ దేశం నిస్సహాయతను తన నటనతో అద్భుతంగా పండించారని రాజమౌళి ప్రశంసించారు.సినిమాలోని రైటింగ్, మ్యూజిక్, వరల్డ్ డిజైన్ వంటి సాంకేతిక అంశాలు కూడా అద్భుతంగా కుదిరాయని ఆయన వెల్లడించారు. మరోవైపు ఈ భారీ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ వద్ద కూడా సునామీ సృష్టిస్తోంది,




## సర్కే చునార్ తేరి సర్కే' పాట వివాదం

### నోరా ఫతేహీపై ముస్లిం సంస్థ ఫత్వా జారీ

కన్నడ చిత్రం 'కేడీ: ద డెవిల్' లోని 'సర్కే చునార్ తేరి సర్కే' పాట తీవ్ర వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పాటలో నటించిన బాలీవుడ్ నటి నోరా ఫతేహీపై అలీగఢ్‌కు చెందిన ముస్లిం పర్సనల్ దారుల్ ఇఫ్తా అనే మతపరమైన సంస్థ ఫత్వా జారీ చేసింది. ఈ పాటలోని సాహిత్యం ఇస్లామిక్ బోధనలకు విరుద్ధంగా ఉందని సదరు సంస్థ పేర్కొంది. ఇటువంటి ప్రదర్శనలు సమాజంలో తప్పుడు సందేశాన్ని పంపుతాయని, ముఖ్యంగా ముస్లిం యువతను తప్పుదోవ పట్టిస్తాయని వారు తమ ఫత్వాలో పేర్కొన్నారు. మరోవైపు ఈ పాటకు దేశవ్యాప్తంగా వస్తున్న నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ పాటపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ఈ విషయాన్ని ధృవీకరించారు. మరోవైపు ఈ వివాదంపై నోరా ఫతేహీ స్పందిస్తూ.. ఈ పాట హిందీ వెర్షన్‌లో తనకేమీ సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్ల క్రితం సంజయ్ దత్ వంటి దిగ్గజ నటుడితో కలిసి నటించే అవకాశం రావడం, అలాగే ఇది 'నాయక్ నహీ ఖల్ నాయక్ హూ మై' వంటి ఐకానిక్ సాంగ్ రీమేక్ అని భావించి తాను అంగీకరించానని తెలిపారు.



## నితిన్ మళ్లీ గాడిలో పడేనా?

టాలీవుడ్ హీరో నితిన్ ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో, 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా డిజాస్టర్లుగా మారి ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ పరిస్థితుల్లో రూట్ మార్చిన నితిన్, కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం ఒక కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి ఆసక్తి నెలకొంది. ఇంతలోనే నితిన్ మరో రెండు క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందులో ఒకటి 'ఆయ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ చిత్రాన్ని నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలై నుంచి షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని ఎ÷–లాన్ చేస్తున్నారు. ఇదే కాకుండా, మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో వెలువడే అవకాశం ఉంది.రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్‌కు భిన్నంగా, కొత్త తరహా కథలతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# సామ్రాజ్యవాదంపై విప్లవ గర్జన

## సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాడటమే భగత్ సింగ్‌కు నిజమైన నివాళి

## అమెరికా ఆధిపత్య ధోరణులతో ప్రపంచ శాంతికి విఘాతం

## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

అక్షరకలం నల్గొండ




సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ ల వర్ధంతి స్థానిక దొడ్డి కొమురయ్య భవనంలో ఘనంగా జరిగింది. వారి చిత్రపటాలకు నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ చూపించిన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమనిన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సామ్రాజ్యవాద ధోరణులు, ముఖ్యంగా అమెరికా ఆధిపత్య విధానాలు అభివృద్ధి చెందుతున్న దేశాలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. యుద్ధాల వల్ల అమాయక ప్రజల ప్రాణాలను బలివుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా తమ ఆధిపత్యాన్ని విస్తరించేందుకు యుద్ధాలను ప్రోత్సహించడం వల్ల ప్రపంచ శాంతికి భంగం కలుగుతోందని విమర్శించారు. యుద్ధం వల్ల అభివృద్ధి కంటే విధ్వంసమే ఎక్కువగా జరుగుతుందని, పేద ప్రజలే ఎక్కువగా నష్టపోతారని తెలిపారు. దేశాల మధ్య సమస్యలను చర్చలు, రాజదౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవాలి,హింసకు బదులుగా శాంతి మార్గాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా దేశంలో మతోన్మాద శక్తులు పెరుగుతున్నాయని, ఇవి ప్రజల మధ్య విభేదాలను రెచ్చగొట్టి సామాజిక ఐక్యతను దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం పరిచారు . మతం పేరుతో బిజెపి ప్రభుత్వం రాజకీయాలు నడపడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమనిన్నారు. మతోన్మాదం వల్ల దేశ అభివృద్ధి దెబ్బతింటుందని, సామాన్య ప్రజలే నష్టపోతారని తెలిపారు. ప్రతి పౌరుడు లౌకికవాద విలువలను కాపాడాలని, పరస్పర గౌరవంతో జీవించాలనిన్నారు . భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి , అమెరికా సామ్రాజవాదానికి వ్యతిరేకంగా యువత, ప్రజలు పోరాడాలి సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, ప్రభావతి, చిన్న పాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పీ. నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, మల్లం మహేష్, నల్ప రాజు సైదులు, ఖమ్మంపాటి శంకర్, ఆకారపు నరేష్, మన్నెం బిక్షం, తుమ్మల పద్మ, రవీందర్, పూల సత్యనారాయణ, మట్టయ్య, యాదగిరి, సాదక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిలువు దోపిడీ చేస్తే ఊరుకోం

-- జనసేన నేత చందు నాయక్

అక్షరకలం దేవరకొండ



రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద పశువుల సంతగా పేరున్న కొండమల్లేపల్లి సంతలో రైతులను అక్రమ వసూళ్లతో వేధిస్తున్నారని జనసేన పార్టీ ముఖ్య నాయకులు చందు నాయక్, కొత్తగోల నరేష్ మండిపడ్డారు. సోమవారం వారు రైతుల పక్షాన నిలిచి సంతలో నెలకొన్న సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక్కో ఆవుకు రూ. 1000 నుండి 1500 వరకు వసూలు చేయడం దారుణమని, దీనిని రూ. 300కు తగ్గించాలని డిమాండ్ చేశారు.వేసవి దృష్ట్యా రైతులకు నీడ కోసం షెడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి.సంతలో వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. పశువులు పోయినా లేదా నగదు చోరీకి గురైనా నిర్వాహకులే బాధ్యత వహించి రైతును ఆదుకోవాలి.ఎవరికీ లంచాలు ఇవ్వకుండా, పారదర్శకంగా సంత నిర్వహించాలి.ఈ సమస్యలన్నింటికీ కొత్తగా టెండర్ దక్కించుకునే వారు అంగీకరించి, రాతపూర్వక ఒప్పందం చేసుకున్న తర్వాతే వేలం నిర్వహించాలని వారు హెచ్చరించారు. బెదిరింపులకు జనసేన భయపడదని, రైతుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# కొండమల్లేపల్లి గ్రామసభలో రసాభాస

## సర్పంచ్, వార్డు సభ్యుల మధ్య వాగ్వివాదం

## గ్రామ సభ మధ్యలోనే వెళ్లిపోయిన సర్పంచ్





అక్షరకలం దేవరకొండ

కొండమల్లేపల్లి మండల కేంద్రమైన కొండమల్లేపల్లిలో సోమవారం నిర్వహించిన మొదటి గ్రామసభ రసాభాసగా మారింది. పశువుల సంత వేలం పాట విషయంలో పాలకవర్గ సభ్యుల మధ్య తలెత్తిన విభేదాలు చివరకు వాగ్వివాదానికి దారితీశాయి. గ్రామసభ ప్రారంభంలో పలు వార్డులకు చెందిన ప్రజలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం, పశువుల సంత బహిరంగ వేలం పాట విషయమై వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి డాకు నాయక్ ను నిలదీశారు. పాలకవర్గంలోని సభ్యులకు సమాచారం లేకుండా, కనీసం తీర్మానం చేయకుండానే వేలం పాట నోటీసులు ఎలా ఇస్తారని వారు మండిపడ్డారు. ఈ క్రమంలో సర్పంచ్‌కు, వార్డు సభ్యులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం చోటుచేసుకుంది. చర్చ జరుగుతుండగానే సర్పంచ్ “గ్రామసభ ముగిసింది” అంటూ మధ్యలోనే లేచి వెళ్లిపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దీనిపై అసహనం వ్యక్తం చేసిన వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తీరును తప్పుబట్టారు. అనంతరం, పశువుల సంత బహిరంగ వేలం పాటను వారం రోజుల పాటు వాయిదా వేయాలని కోరుతూ ఇంచార్జ్ ఎంపీడీవో సుధీర్ కుమార్ కు వార్డు సభ్యులు వినతి పత్రం అందజేశారు. పారదర్శకత లేకుండా వేలం వేయడం సరికాదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం: బిజెపి నేత భూతరాజు భరత్ కుమార్

అక్షరకలం దేవరకొండ

దేవరకొండ: అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో బిజెపి నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని బిజెపి నాయకులు భూతరాజు భరత్ కుమార్ విమర్శించారు. సోమవారం దేవరకొండలో పార్టీ శ్రేణుల అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, వాటికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి సిద్ధమయ్యామని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతుంటే ప్రభుత్వం భయపడి




అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని మండిపడ్డారు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వం ఇప్పటికైనా హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు జంగిటి మల్లేష్, యువమోర్చా మండల నాయకులు లింగంపల్లి గణేష్, మైనార్టీ మోర్చా నాయకులు సయ్యద్ అలీ, సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య, బూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజి, ఉదయ్, రాహుల్, ఏబీవీపీ పట్టణ కార్యదర్శి దినేష్, చరణ్ తదితరులు ఉన్నారు.

# గోడకొండ్ల గ్రామంలో డ్రైనేజీ అవస్థలు

## నిధులున్నా పూర్తికాని పనులు



అక్షరకలం చింతపల్లి

మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన గొడకొండ్ల గ్రామం వీటి నగర్‌లో డ్రైనేజీ సమస్య గ్రామస్తులకు శాపంగా మారింది. రాష్ట్రీయ రహదారి వెంట సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ డ్రైనేజీ పనుల కోసం ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేసింది. అయితే, కేవలం ఒకవైపు మాత్రమే పనులు పూర్తి చేసి, మరోవైపు పనులను మధ్యలోనే వదిలేశారు. కాంట్రాక్టర్‌కు రావాల్సిన నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. గత రెండేళ్లుగా ప్రత్యేక అధికారుల పాలన సాగినప్పటికీ, ఎవరూ ఈ సమస్యను పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన కాశగోని వెంకటయ్య, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. నిధుల కొరత ఉన్నప్పటికీ, వ్యక్తిగత శ్రద్ధతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. గతంలో మంజూరైన ఐదు కోట్ల నిధులను జిల్లా అధికారులు తక్షణమే విడుదల చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేస్తేనే ఈ మేజర్ గ్రామపంచాయతీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు కోరుతున్నారు.

# వేసవిలో నీటిని వృథా చేయొద్దు: మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్



అక్షరకలం దేవరకొండ

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులు తాగునీటిని ఎంతో పొదుపుగా వాడుకోవాలని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ సూచించారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పెరుగుతున్న ఎండల దృష్ట్యా నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలు, పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, వార్డు సభ్యులు కొర్ర లక్ష్మీ ప్రశాంత్, కొర్ర సునీత బద్దు, పులిజలా సంతోష వెంకట్, కొర్ర కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు బుజ్జి, కలమ్మ, ఏఎన్ఎం విజయ, ఆశా కార్యకర్తలు ధనమ్మ, పాల్గొన్నారు.

# దేవరకొండలో కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ పోరు: ఆర్డీవోకు వినతి

అక్షరకలం దేవరకొండ



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శిస్తూ దేవరకొండలో బీజేపీ నాయకులు ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ మాట్లాడుతూ.. రైతు భరోసా, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు వంటి కీలక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదని మండిపడ్డారు.అలాగే కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్క వెంకటేశ్వర్లు యాదవ్, నేతాల వెంకటేశ్వర్లు, ఉప్పల వెంకటేష్, జల్ద భాస్కర్, నీల సుమన్, తిరుపతి గౌడ్, ఎర్ర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిర్బంధంలో బీజేపీ నాయకులు

## అసెంబ్లీ ముట్టడి పిలుపుతో ముందస్తు చర్యలు



అక్షర కలం : చిట్యాల

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని నిరసిస్తూ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు చేపట్టిన ‘అసెంబ్లీ ముట్టడి’ కార్యక్రమం చిట్యాలలో ఉద్రిక్తంగా మారింది. సోమవారం ఉదయం హైదరాబాద్ తరలివెళ్తున్న బిజెపి నాయకులను చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ నేతృత్వంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ?ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రైతులు, మహిళలు, యువత, మరియు ఉద్యోగులను నిలువునా వంచించిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 వాగ్దానాలు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, బిజెపి ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందని స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బిజెపి ప్రధాన కార్యదర్శి చంచు శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు కూరెల్ల శ్రీను, పాల రవి వర్మ, బెల్లి నరేష్, మురళీకృష్ణ, నూకేష్ తదితరులు ఉన్నారు.

# పదవిలో చేరిన “జూలూరు”

## జోడో యాత్రికురాలికి కీలక బాధ్యత

## ఓబీసీ కమిషన్ కన్వీనర్‌గా డాక్టర్ జూలూరు ధనలక్ష్మి బాధ్యతల స్వీకరణ

## బీసీల సమస్యలపై ఇక పోరు

అక్షరకలం దేవరకొండ

రాష్ట్ర ఓబీసీ కమిషన్ కన్వీనర్‌గా ప్రముఖ కాంగ్రెస్ నాయకురాలు, జోడో యాత్రికురాలు డాక్టర్ జూలూరు ధనలక్ష్మి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నియమించిన ఈ కీలక పదవిలో ఆమె బాధ్యతలు చేపట్టడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. జూలూరు ధనలక్ష్మి గతంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలుగా తనదైన ముద్ర వేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన ‘భారత్ జోడో యాత్ర’లో క్రియాశీలకంగా పాల్గొని జోడో యాత్రికురాలిగా గుర్తింపు పొందారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న ఆమెను ఓబీసీ కమిషన్ కన్వీనర్‌గా నియమించడం పట్ల బీసీ సామాజిక వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, పార్టీ అధిష్టానానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సమస్యల పరిష్కారానికి, వారి సామాజిక, ఆర్థికాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# యాదాద్రి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వినతుల వెల్లువ

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమస్యల పరిష్కారం కోసం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 52 అర్జీలను అధికారులు స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ -39, డివిజనల్ పంచాయతీ -5 ,జిల్లా మేనేజర్ సివిల్ సప్లై, జిల్లా గ్రామీణ అభివృద్ధి, సివిల్ కోర్టు, ఎంప్లాయిమెంట్, లీగల్ సర్వీస్ అథారిటీ, జిల్లా మార్కెటింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ వన్, ఈ ఈ పంచాయతీ రాజ్ , డి డబ్ల్యు ఓ శాఖలకు ఒక్కొకటి చొప్పున అర్జీలు వచ్చాయి.



(1) దళిత బంధు డబ్బులు ఇప్పించాలని
అడ్డగూడూరు, మోత్కూరు మండలాలకు చెందిన దళితులకు దళిత బంధు పథకం కింద రెండవ విడుతలో మంజూరైన నిధులను వెంటనే విడుదల చేసి ఇప్పించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

(2) గరికపాటి పై చర్యలు తీసుకోవాలని
ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని బడి పిల్లల మధ్యాహ్న భోజనం గురించి, పౌష్టికాహారం గురించి వ్యంగ్యంగా మాట్లాడిన గరికపాటి నరసింహారావు పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.

(3) వేతనాలను ఇప్పించి, పని కల్పించాలని
షెడ్యూల్ కులాల, తెగల సంక్షేమ వసతి గృహాల్లో సెక్యూరిటీ గార్డు గా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న చాలా కాలంగా వేతనాలు ఇవ్వడం లేదని, ఇప్పించాలని కోరుతూ రాజేల్ల, సుశీల లు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

(3) సీనియర్ సిటిజన్ జీవన భృతి ఇప్పించాలని యాదగిరిగుట్ట కు చెందిన ముక్కెర్ల నర్సమ్మ కుమారులు తన జీవనభృతికి, ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు ఇవ్వడం లేదని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

(4) రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం ను తరలించాలని
రేషన్ దుకాణాల్లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం ను వెంటనే షిఫ్ట్ చేయాలని డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు తెలుగులో రాజయ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జెడ్పీ సిఈఓ శోభారాణి డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, డి డబ్ల్యూ ఓ నర్సింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భాజాపా తలపెట్టిన అసెంబ్లీ ముట్టడిని భగ్నం చేస్తూ పోలీసుల ముందస్తు అరెస్టులు

**అక్షర కలం రామన్నపేట**




తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక, కమీషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు నేతృత్వంలో భాజాపా శ్రేణులు సోమవారం తలపెట్టిన "అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేస్తూ భాజాపా నాయకులను ముందస్తు అరెస్టులు చేసారు. రామన్నపేట మండలం ఇంద్రపాల నగరం కు చెందిన భాజాపా కిసాన్ మోర్చ జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ ను పోలీసులు తన ఇంటి వద్ద అరెస్టు చేసి రామన్నపేట పోలిస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్టులతో, అవినీతి పాలనతో కాంగ్రెస్ పార్టీ మనుగడ సాధించలేదని, ప్రజా ఉద్యమాలను ఆపలేరని కొడారి వెంకటేష్ అన్నారు.

# కాంగ్రెస్ బలోపేతమే మా లక్ష్యం

### నూతనంగా ఎన్నికైన జిల్లా నాయకులు

### మండల అధ్యక్షులు కరంటోతు

### శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**అక్షరకలం చౌటుప్పల్**

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో కృషి చేస్తామని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కత్తుల లక్ష్మయ్య అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో వారిద్దరినీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. పార్టీ ఆదేశానుసారం క్రమశిక్షణతో పనిచేస్తూ కార్యకర్తలందరికీ అండగా ఉంటామని నాయకులు స్పష్టం చేశారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో మండలంలో జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయికి తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా శ్రేయస్కర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.?కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ మన్ననలు పొందేలా మా బాధ్యతలను నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# దేవరకొండలో సివిల్ సప్లయ్ అధికారుల మెరుపు దాడులు

### 27 గ్యాస్ సిలిండర్లు సీజ్

**అక్షరకలం దేవరకొండ**

పట్టణంలోని వాణిజ్య సముదాయాల్లో నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాల (డొమెస్టిక్ ) గ్యాస్ సిలిండర్లను వాడుతున్న వారిపై సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం కొరడా ఝులిపించింది. సోమవారం దేవరకొండ పట్టణంలోని పలు చికెన్ సెంటర్లు, హోటళ్లు, బేకరీలలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో అక్రమంగా వినియోగిస్తున్న 27 గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 3 నిండుగా ఉన్న సిలిండర్లు కాగా, 24 ఖాళీ సిలిండర్లు ఉన్నాయి. సీజ్ చేసిన ఈ సిలిండర్లను భద్రత నిమిత్తం స్థానిక హెచ్ పి గ్యాస్ గోదాముకు తరలించి అప్పగించారు. ఈ తనిఖీల్లో సివిల్ సప్లయ్స్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు:బోడిగే అంజయ్య (ఓ ఎస్ డి ఈ టి సిటీమ్-1),ఎమ్.డి. కమాల్ పాషా (ఈ టి సి టీమ్-1)ఎస్.డి. ముబీన్ (డిప్యూటీ తహసీల్దార్, సివిల్ సప్లయ్స్) ,డిప్యూటీ తహసీల్దార్లు: ఎ. దీపక్, ఎ. సైదులు, కుమార్ రెడ్డి,టాస్క్ ఫోర్స్ సిబ్బంది: సైదులు పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు "వాణిజ్య అవసరాలకు గృహ వినియోగ సిలిండర్లను వాడటం చట్టరీత్యా నేరం. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి."




# ప్రభుత్వ పథకాల ఫలాలు క్షేత్రస్థాయికి చేరాలి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను సీరియస్ గా తీసుకోండి

### ఏప్రిల్ 2 గ్రామ సభల్లోగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి

### యూటిలైజేషన్ సర్టిఫికెట్లను వెంటనే సమర్పించాలి

### జిల్లాలో ఏబీసీ కేంద్రాల ఏర్పాటుకు ఆదేశం



**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపించేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను సీరియస్ గా తీసుకోవాలి. ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దు. గతంలో ఆదేశించినట్లు ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభలో ప్రభుత్వ ప్రాధామ్య పథకాలు, 6 గ్యారంటీలకు సంబంధించి గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్,జిల్లా వారిగా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను తక్షణమే తయారు చేసి సిపిఓ కు సమర్పించాలి. మండల ప్రత్యేక అధికారులు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను సందర్శించి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చురుకుగా నిర్వహించాలి. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి. జనగణనకు సంబంధించి తక్షణమే ఎన్యుమరేషన్ బ్లాక్ లను నిర్ణయించడంతోపాటు, సూపర్వైజర్ల తుది జాబితాను రూపొందించాలి. అంతేకాక నియామకపు తరువులు జారీ చేయాలి. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న దృష్ట్యా వివిధ పథకాల కింద నిధులు పొందిన అధికారులందరూ తక్షణమే యుటీలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించాలి. జంతు సంరక్షణ లో భాగంగా మిర్యాలగూడలో చేపట్టిన ఏబీసీ స్టెరిలైజేషన్ కేంద్రం పనులను వేగవంతం చేయాలి. మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ప్రతిరోజు పనులు జరిగేలా చూడాలి. దేవరకొండ ఆర్డిఓ దేవరకొండలో ఏబి సి కేంద్రం ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలాన్ని చూడాలి. అందరూ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి అన్ని మేజర్ గ్రామపంచాయతీలు, అన్ని మున్సిపాలిటీలలో ఏబీసీల ఏర్పాటుకు స్థలాన్ని చూడాలి. కుక్కల రిహబిలిటేషన్ గాను నల్గొండ మున్సిపల్ కమిషనర్ నల్గొండలో కుక్కల షెల్టర్ ను ఏర్పాటు చేయాలి. ప్రత్యేకించి ప్రభుత్వ సంస్థల ఆవరణలలో సంచరించే కుక్కలకు సెంటర్లకు తరలించే ఏర్పాటు చేయాలి. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఒక రోజు "దత్తత" కార్యక్రమాన్ని నిర్వహించి ఆవులు, కుక్కలను దత్తత ఇచ్చేలా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ చూడాలి. దీనికి మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ సహకార అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ, తదిత అంశాలపై సమీక్షించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 40 పిటిషన్లు, ఇతర శాఖలకు 43 పిటిషన్లు, మొత్తం 83 ఫిర్యాదులను ప్రజలు ప్రజావాణిలో సమర్పించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్ట్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు జిల్లాల స్థాయి కబడ్డీ క్రీడలు ప్రారంభం.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి...

## నువ్వా నేను అన్నట్టుగా సాగుతున్న కబడ్డి క్రీడలు

**తుంగతుర్తి మార్చి 23 (అక్షర కలం)**





తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రావు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, మూడు జిల్లాల స్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభిస్తానికి ముఖ్యఅతిథిగా గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, స్నేహ సంబంధాలు బలపడతాయని అన్నారు, యువకుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలిగి తీయడానికి ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని భుజాన పెట్టుకొని నిర్వహిస్తున్నఅరుంధతి యూత్ సభ్యులను ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు అభినందించారు. అనంతరం పలు గ్రామాల నుంచి క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొన్నారు. కబడ్డీమొదటగా పనిగిరి ,మోతే ఇరుజట్లు తలపడ్డాయి. నువ్వా నేను అన్నట్టుగా ఉత్కంఠ గా సాగగా గ్రామ ప్రజలు ఎవరు గెలుస్తారు ఊహించని విధంగా ఈ ఇరుజట్లు అంతా ఉత్కట్టంగా తలపడ్డాయి. చివరిగా మోతే కబడ్డీ టీం పై పనిగిరి జట్టు విజయం సాధించింది. అనంతరం అరుంధతి యూత్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సింగిల్ డాన్స్, గ్రూప్ డాన్స్, నాటికలు వివిధ గ్రామాల నుంచి వచ్చి తమ ప్రతిభను కనబరిచారు. దీనిని తిలకిస్తానికి గ్రామాల్లోని మహిళలు,యువకులు, గ్రామస్తులు మరియు వివిధ గ్రామాల క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు , పి ఈ టి లు, అరుంధతి యూత్ యువజన గ్రామాల క్రీడాకారులు, పాల్గొన్నారు.

# నేడు దేవరకొండలో భారీ జాబ్ మేళా

**అక్షరకలం దేవరకొండ**




స్థానిక ఎం.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 24న (మంగళవారం) ఉదయం 9:30 గంటలకు భారీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఫార్మా సంస్థ 'ఎం.ఎస్.ఎన్ లాబొరేటరీస్'లో ప్రొడక్షన్ ట్రైనీ పోస్టుల భర్తీకి తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టాస్క్) ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరుగుతాయని వెల్లడించారు. ఇంటర్ (ఎంపీసీ , బైపీసీ , (ఎం ఎల్ టి ), డిగ్రీ (బిఎస్ సి కెమిస్ట్రీ, బి .ఏ , బి .కాం ). 2022-2025 మధ్య ఉత్తీర్ణులైన వారు, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులు.17 నుండి 22 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన వారికి నెలకు రూ.15,000 వేతనంతో పాటు ఏడాది పాటు ఉచిత హాస్టల్, బస్సు సౌకర్యం కల్పించబడుతుంది. వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా నియామకాలు ఉంటాయి.ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో ఉదయం 9 గంటలకే కళాశాల ప్రాంగణానికి చేరుకోవా లని కోరారు. ఇతర వివరాలకు 9703802151, 9491622900 నంబర్లను సంప్రదించవచ్చు.

# అనుకూలమైన చోట ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు వినతి

**మేడ్చల్, మార్చి 23 (అక్షరకలం):**



స్థానిక వార్డు ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యగా అనుకూలమైన ప్రదేశంలో సరిగ్గా ఎర్థింగ్ లేనటువంటి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని అత్వెల్లిలోని విద్యుత్ ఇంజనీర్ ను ఎల్లంపేట్ మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ వచ్చుపల్లి అర్చన శ్రీనివాస్ కోరారు. సోమవారం అత్వెల్లిలోని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ను అర్చన శ్రీనివాస్ కలిసి సురక్షితమైన ప్రదేశంలో సరిగ్గా ఎర్థింగ్ లేనటువంటి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని వినతిని అందజేశారు. 24వ వార్డు పరిధిలోని నర్సరీ వద్దనున్నటువంటి ట్రాన్స్ఫార్మర్ కు ఎర్థింగ్ సరిగ్గా లేకపోవడం వలన స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యగా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ ను అనుకూలమైన చోట ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ వినతిపత్రంలో కోరారు.

# పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి

## సర్పంచ్ మోర సంధ్యా భిక్షం

**తుంగతుర్తి మార్చి 23,(అక్షర కలం):**

పశుపోషకులు నిర్లక్ష్యం చేయకుండా పశువులకు టీకాలు వేయించాలని సర్పంచ్ మోర సంధ్య భిక్షం అన్నారు. సోమవారం మండల పరిధిలోని కరివిరాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ వ్యాధి సోకితే పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని, ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు గ్రామంలో 74 పశువులకు టీకాలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఆకుల నరేష్, సిబ్బంది రవి, శ్రీను, రైతులు పాల్గొన్నారు.


# నేడు పెద్ద కొండూరు లో వెల్ నెస్ సెంటర్ ప్రారంభించనున్న కలెక్టర్

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలోని శ్రీ సాయి యాదాద్రి సేవాశ్రమంలో (వృద్ధాశ్రమం) శ్రీ సత్య సాయి సుజల స్రవంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం వెల్ నెస్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు సాయి యాదాద్రి సేవా సంస్థ అధ్యక్షులు అశోక్, ట్రెజరర్ మహేష్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులుగా చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి మనోహర్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జి.లక్ష్మీ నరసింహ రెడ్డి, పెద్ద కొండూరు సర్పంచ్ శిరీషా ఇస్తారి లు హాజరవుతారని వారు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, శ్రీ సాయి యాదాద్రి సేవా సంస్థ సభ్యులు, దాతలు, మీడియా మిత్రులు, శ్రేయోభిలాషులు, పెద్ద కొండూరు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

# 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన రాష్ట్ర క్వాలిటీ ఆడిట్ అధికారి. వెంకటేశ్వర్లు

**నల్లగొండ అక్షరకలం**



సోమవారం రోజున నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి 108 అంబులెన్స్ ను రాష్ట్ర ఆడిట్ అధికారి వెంకటేశ్వర్లు గారు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు అంబులెన్స్ లో ఉన్నటువంటి పరికరాల పనితీరును మరియు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు అన్ని పరికరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది కిరణ్ ,వెంకటయ్యులు పాల్గొన్నారు

# పరీక్షా కేంద్రాలలో లోపాలు ఉండకూడదు .. కలెక్టర్ చంద్రశేఖర్

**అక్షరకలం నల్గొండ**



పదవ తరగతి పరీక్షలు ముగిసేవరకు కేంద్రాలలో వసతుల కల్పనలో ఎలాంటి లోపం ఉండకూడదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఉన్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఎప్పటిలాగే ఉండాలని,ప్రత్యేకించి తాగునీరు, శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,టాయ్ లెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని అధికారులకు చెప్పారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా కుండలలో తాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రత ఏర్పాటు చేయాలని తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని,పూర్తి స్థాయిలో తనిఖీ తర్వాతే విద్యార్థులను పరీక్ష కేంద్రం లోకి పంపించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల హాజరు,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స లో భాగంగా ఏ ఎన్ ఎం తో మాట్లాడారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

# చేనేత కార్మికుల ఆకలి చావులను ఆపండి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చేనేత కార్మికుల సమస్యలను తీర్చాలి

## చేనేత కార్మిక నాయకులు

**అక్షరకలం చౌటుప్పల్**






చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మార్చి 25వ, తేదీన ఇందిరాపార్క్ హైదరాబాద్ దగ్గర జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్కాల చంద్రశేఖర్, సంస్థాన్ నారాయణపురం, పుట్టపాక, గట్టుప్పల్,చౌటుప్పల, కొయ్యలగూడెం,పోచంపల్లి చండూరు,చేనేత కార్మికుల తో సమావేషమై కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ,కార్మికుల సమస్యలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించక పోవడంతో చాలా దారుణంగా తయారయ్యి ఆకలి చావు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో చేనేత కార్మికులు ఎన్నో పోరాటాల ఉద్యమాల ద్వారా సాధించుకున్న పథకాలను అనగా జాతీయ చేనేత బోర్డు,హ్యాండీ క్రాఫ్ట్ బోర్డు,మహాత్మాగాంధీ బోనకర్ భీమ యోజన,ఐసిఐసిఐ లాంబార్ టు హెల్త్ స్కీమ్,హౌస్ కం వర్క్ షీట్,పథకాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని,చేనేత పరిశ్రమ నుండి సరుకులు రంగులు రసాయనాలతోపాటు చేనేత చీరలపై (జిఎస్టి)విధించడం వల్ల చేనేత పరిశ్రమపై చావు దెబ్బ పడిందని,మన రాష్ట్రం ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిన్నర అయిన గాని ఋణమాఫీ అమలు జరుగలేదు అని అన్నారు.2025 నవంబర్ 20వ, తేదీన కమిషనర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా ఫలితంగా రుణమాఫీ అయిందని.కానీ అధికారులు కార్మికుల అకౌంట్లో డబ్బులు జమ చేయలేదని తెలిపారు.నేతన్న భరోసా పథకం ప్రకటించి రెండెండ్లు దాటినా అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికుల అకౌంట్ లలో రెండు నెలలు జమ చేసి పది నెలల నుండి జమ చేయడం లేదు.జియో టాగ్ ఉండి మరణించిన చేనేత కార్మిక కుటుంబాలకు రెండు ఏండ్లు దాటిన నేటికీ నేతన్న భీమ ఎక్స్గ్రేషియా నేటికీ రాలేదని,చేనేత కార్మికులకు పెట్టుబడి సాయం కింద వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని,చేనేత వస్త్రాలపైన ముడీ సరుకు పైన నూలు రంగులు రసాయనలపై,చేనేత చీరల పైన జీరో జీఎస్టీ చేయాలని అన్నారు.2026 మార్చి 25 వ తేదీన హైదరాబాదులోని ఇంద్ర పార్క్ దగ్గర మహా ధర్నాకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని చేనేత కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం,గట్టుప్పల,పుట్టపాక చేనేత కార్మికులు,తదితరులు,పాల్గొన్నారు.

# భూదాన్ భూముల కేసులో మరో నలుగురు కీలక నిందుతులు అరెస్ట్: టౌన్ ఏసీపీ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాలకు, ఆక్రమణలకు పాల్పడిన వారి పై జతీ. చీశీ. 101/2026, ఖ/గా 111 (1) (అఅ), 318(4) తీ/ష 3(5) శీట దీచీూ 2023 క్రింద గతంలో ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసులో మరో నలుగురు కీలక నిందుతులైన 1.కల్తీ రామచంద్రయ్య 2. బాణాల లక్ష్మణ చారి 3. చిప్పనపల్లి వీరయ్య 4. కుంజా కృష్ణయ్య ను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. ఆయా కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా ఈ కేసు లో ప్రధాన నిందుతులైన 1) పోలెబోయిన ముత్తయ్య, 2)బల్లి శ్రీనివాస్, 3)కొప్పెర వెంకన్న, 4)కొట్టే బసు,5) సంపంగి వెంకటాచలం, లను మెజిస్ట్రేట్ అనుమతి తో పోలీస్ కస్టడీపై తీసుకొచ్చి విచారించిన అనంతరం సోమవారం తిరిగి జ్యుడీషియల్ రిమాండుకు తరలించడం జరిగిందని అన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు పదహారు (16) మంది నిందుతులను అరెస్ట్ చేయడం జరిగిందని, నిందుతుల అక్రమ అస్తులను గుర్తించి వాటిని చట్ట ప్రకారంగా స్వాధీనం పర్చుకొనుటకు ప్రక్రియ కొనసాగుతుందని ఏసీపీ తెలిపారు.




# సేవా కార్యక్రమాలు కొనసాగింపు

## ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు మొయ్య రాంబాబు

**మందమర్రి, మార్చి 23 అక్షర కలం ప్రతినిధి:**

ఇటీవల మృతి చెందిన తన భార్య మొయ్య లావణ్య పేరుతో సేవ సమితి ఏర్పాటు చేసి, సేవా కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుందని ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ పట్టణ



అధ్యక్షుడు, ట్రస్ట్ చైర్మన్ మొయ్య రాంబాబు తెలిపారు. పట్టణానికి చెందిన మాజీ ఆటో డ్రైవర్ సుధాకర్ తమ్ముడు బూర రవి ఇటీవల మృతిచెందగా, మొయ్య లావణ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రవి పెద్ద కర్మ సందర్భంగా వారి నివాసంలో సోమవారం రవి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, రవి అకాల మృతికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబాన్ని ఓదార్చారు. పేదవారు ఎవరు చనిపోయిన ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో చైర్మన్ లు సముద్రాల శ్రీనివాస్, సభ్యులు సారయ్య, లింగమూర్తి, మల్లేష్, ప్రసాద్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# 8వ రోజుకు ఇండ్ల స్థలాల పోరాటం

### ప్రధాన సమస్యను పట్టించుకోని యూనియన్ నాయకులు

### యూనియన్ల కతీతంగా జర్నలిస్టులు పోరాటానికి సిద్ధం కావాలి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఖమ్మం: జిల్లా మంత్రులు జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం ఇచ్చిన 23.02 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాలుగా అప్పగించాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబు రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కొరకొప్పుల రాంబాబు మాట్లాడుతూ... జర్నలిస్టులందరూ తమ కుటుంబ సభ్యులుగా భావించే జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని అమలు చేసుకునేందుకు ముందుకు రాకపోగా అందరి ఇళ్ల స్థలాల కై పోరాటం చేస్తున్న వారికి మద్దతు తెలపకపోవడం చాలా బాధాకరమన్నారు. పోరాటం చేయకుండా ఇళ్ల స్థలాలు రావని గత రెండున్నర దశాబ్దాల కాలంగా అర్హులైన జర్నలిస్టులందరికీ తెలిసిన విషయమే. యూనియన్లు ఆయా సంఘాల కార్యక్రమాలకు, సభలు సమావేశాలకు జర్నలిస్టులను వాడుకోవడమే కానీ వారి ప్రధాన సమస్య ఇండ్ల స్థలాల సమస్యను తీర్చేందుకు ముందుకు రావడం లేదని విమర్శించారు. సమాజంలో ప్రతి సమస్య పరిష్కారం కావాలంటే పోరాటం చేయక తప్పడం లేదని, అదే తరహాలో నేడు ఆశా కార్యకర్తల జీతాలను పెంచేందుకు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేయాలని ఖమ్మం మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడం జర్నలిస్టులకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. నాయకుల మాటలు నమ్మి ఇప్పటికే రెండున్నర దశాబ్దాల కాలం మోసపోయావని ప్రతి జర్నలిస్టు గమనించాలన్నారు. సమాజంలో ప్రజలందరి సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాల అమలు కోసం, జీతభత్యాలు లేకపోయినప్పటికీ, కాల పరిమితి లేకుండా రాత్రింబగళ్లు కష్టపడి జర్నలిస్టులు పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులను మోసం చేసే ప్రభుత్వాలు భవిష్యత్తులో మనుగడును కొనసాగించలేవని పేర్కొన్నారు. భార్యా, పిల్లలు, కుటుంబ నేపథ్యాన్ని వదిలి గత ఎనిమిది రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ యూనియన్లు, నాయకులు గుర్తించకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. మార్చి 31 అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే పోరాటాన్ని రిలే నిరాహారదీక్ష గా కొనసాగిస్తానని, కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులు స్వతంత్రంగా ఆలోచించి తమ సమస్యగా పరిష్కారానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణలో నవోదయ విద్యాలయాల విస్తరణ పరిస్థితి ఏంటి..?

### పెద్దపల్లి, మంచిర్యాలపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



దేశంలోని ప్రతి జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని కేంద్రం ప్రకటించినప్పటికీ, తెలంగాణలో ఆ లక్ష్యం ఇంకా పూర్తిగా అమలు కాలేదని, కొత్త జిల్లాల్లో నవోదయాల ఏర్పాటు ఎందుకు జరగడం లేదని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో ప్రతిపాదనలు ఉన్నాయా? ఉంటే అవి ఏ దశలో ఉన్నాయో వివరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో సోమవారం ప్రశ్నించారు. దీనికి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి సమాధానం ఇస్తూ దేశవ్యాప్తంగా నవోదయాల ప్రస్తుత పరిస్థితిని వివరించారు. తెలంగాణలో పరిమిత విస్తరణ దేశంలో 689 జవహర్ విద్యాలయాలు ఉండగా..తెలంగాణలో మాత్రం ఈ పథకం విస్తరణ పూర్తి కాలేదు. రాష్ట్రంలో 16 నవోదయ విద్యాలయాలు మాత్రమే మంజూరై, వాటిలో 15 ప్రస్తుతం పనిచేస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, సిద్దిపేట తదితర జిల్లాల్లో ఇవి కొనసాగుతున్నాయి. అయినప్పటికీ మరికొన్ని జిల్లాలు ఇంకా ఈ అవకాశానికి దూరంగా ఉన్నాయి. కొత్త నవోదయాల మంజూరుపై కేంద్ర మంత్రి స్పష్టత ఇస్తూ.. రాష్ట్ర ప్రభుత్వాలు భూమి ఉచితంగా కేటాయించడం, తాత్కాలిక భవనాలు ఏర్పాటు చేయడం, మౌలిక వసతులు కల్పించడం వంటి షరతులు నెరవేరితేనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రతిపాదనలు కూడా ఈ ప్రమాణాలపైనే ఆధారపడి ఉన్నాయని వివరించారు.

# పట్టణ అభివృద్ధికి తోడ్పడాలి

### పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు

**మందమర్రి, మార్చి 23 అక్షర కలం ప్రతినిధి:**



పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్నులు, నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, వాణిజ్య పన్నులు మార్చి 31, 2026 లోపు చెల్లించి, పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు సోమవారం ప్రకటనలో కోరారు. పన్నులు చెల్లించని వారిపై తెలంగాణ పురపాలక చట్టం 2019 నందలి సెక్షన్ 100(2) ప్రకారం ప్రతి నెల 2 శాతం వడ్డీ పై వడ్డీ పడి భారం పడుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు సకాలంలో ఆస్తి (ఇంటి పన్ను) పన్నులు, నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, వాణిజ్య పన్నులను తమ వద్దకు వస్తున్నటువంటి బిల్ కలెక్టర్లకు, వార్డు అధికారికి చెల్లించగలరని సూచించారు. లేనిపక్షంలో తెలంగాణ పురపాలక చట్టం 2019 నందలి సెక్షన్ 87 ప్రకారం వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందన్నారు.

# ధన్వాడ రైతు బజార్ పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### అధికారులతో మాట్లాడిన కాంట్రాక్టర్ నారాయణస్వామి....

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,22)**



నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో 2023, 24 సంవత్సరంలో నిర్మాణం చేపట్టిన రైతు బజార్ పనులు చేపట్టడం జరిగింది ఇట్టి పనులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కాంట్రాక్టర్ గాజుల నారాయణస్వామి ప్రభుత్వ అధికారులను కోరారు. సోమవారం నాడు మండల ఎంపీడీవో కార్యాలయంలో మండల ఇన్చార్జి ఎంపీడీవో తో అదేవిధంగా ధన్వాడ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుల తో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా మండల కేంద్రాలలో గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులపై చేసిన పనులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆదేశాలు ఉన్న నాకు రావాల్సిన రైతు బజారు పెండింగ్ బిల్లులు రూ, ఏడు లక్షల 63000 రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. గతంలో ధన్వాడ మండల కేంద్రంలో చేసిన పలు పనులకు పెండింగ్ బిల్లులు ఇవ్వడం జరిగిందని తెలిసిందని ఆయన అధికారులను అడిగారు. తనకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఎందుకు ఇవ్వడం లేదని అధికారులను ప్రశ్నించారు. తక్షణమే రైతు బజార్ పనులు పూర్తి చేసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే తమకు రావాల్సిన పెండింగ్ విల్లులను అందేలా చూడాలని కాంట్రాక్టర్ నారాయణస్వామి అధికారులను కోరారు.

# పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా టీకా వేయించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 23:**



పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా పశు సంవర్ధక, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల సంచార వాహనాన్ని జిల్లా పశువైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, మార్చి 10వ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు 8వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాడి పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీ ఫారాలలో గాలికుంటు వ్యాధి నివారణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, పాడి రైతులు తమ పశువులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంలోని సాధ్యం





**మేడ్చల్, మార్చి 23 (అక్షరకలం):**

పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్, కౌన్సిలర్ విగ్నేశ్వర్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రాజబొల్లారానికి చెందిన ఎండి పర్వేజ్, అస్మా బేగంలు ఇందిరమ్మ ఇంటి పథకానికి అర్హులయ్యారు. సోమవారం నిర్మాణం పూర్తి చేసుకున్న ఇంటిని మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజ బొల్లారం పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు కలిసి కలిసి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధి పొందిన ఎండి పర్వేజ్, అస్మా బేగంలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదవాడి సొంతింటి కళను ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని ఇంటి నిర్మాణానికి అందజేస్తూ పేదల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడటం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పోచయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, కౌన్సిలర్లు పార్వతీ తారయ్య, శాంతి రాజు నాయక్, మండల అధ్యక్షుడు గోమారం రమణా రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వరదా రెడ్డి, సీనియర్ నాయకులు సద్ది ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

### ఎస్సిఈయు (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి

### సింగరేణి ఏరియా పర్సనల్ డిజిఎం సిహెచ్ అశోక్

**మందమర్రి, మార్చి 23 అక్షర కలం ప్రతినిధి:**



రక్తదానం చెయ్యడమంటే ప్రాణదానం చేయడం తో సమానమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి, సింగరేణి ఏరియా డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్ లు తెలిపారు. సోమవారం షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యూనియన్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో పట్టణంలోని మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి వారు యూనియన్ సలహాదారులు ఎస్ నాగరాజు గోపాల్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్, ఏరియా అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి లతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు సుమారు 100 మంది రక్తదానం చేయగా, రక్తదాతలను అభినందిస్తూ, అతిథులు వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ, అతి చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య కాంక్షతో బ్రిటిష్ పాలకులను గడగడలాడించి, వెన్నులో వణుకు పుట్టించిన భగత్ సింగ్ ను బ్రిటిష్ పాలకులు ఉరి తీయడం జరిగిందని, వారి త్యాగానికి గుర్తుగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ వివిధ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, కాగడాల ప్రదర్శనలు, క్విజ్ పోటీలు వంటివి నిర్వహిస్తామని తెలిపారు. అందులో భాగంగా రక్తహీనతతో బాధపడే ప్రజలను కాపాడే విధంగా చేసిన ఈ ప్రయత్నానికి కార్మికుల నుండి అన్యూహస్పందన వచ్చిందని, కార్యక్రమానికి సహకరించిన కార్మికులందరికీ యూనియన్ బ్రాంచ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిజిఎం పర్సనల్ అశోక్ మాట్లాడుతూ, సిఐటియు నాయకులు ఇలాంటి సమాజ హిత సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. యూనియన్ బ్రాంచ్ నాయకులు మాట్లాడుతూ, రక్తదానం చేసిన వారు, వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో జీవిస్తూ, తోటి కార్మికులను, ప్రజలను కాపాడడం కొరకు ఎల్లవేళలా ఆరోగ్య ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# నాచారం మాదిగ శ్మశానవాటిక అభివృద్ధికి నిధుల మంజూరు -- కమిటీ హర్షం

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప్పల్**

### కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు

**ఉప్పల్, మార్చి 23 (అక్షర కలం):**

నాచారం గ్రామంలో గత 70 సంవత్సరాలుగా కొనసాగుతున్న మాదిగ శ్మశానవాటిక అభివృద్ధికి నిధులు మంజూరు కావడంతో కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శ్మశానవాటికలో ఇప్పటివరకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో దహన సంస్కారాలు నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందని, వెయిటింగ్ షెడ్ లేక ప్రజలు వర్షంలో తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. చిన్న బోరు ఉన్నప్పటికీ తగిన నీటి సౌకర్యం లేకపోవడం, బాత్రూములు పాడై కూలిపోయే పరిస్థితిలో ఉండడం వల్ల టెంట్లు వేసుకుని బయట స్నానం చేయాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు వివరించారు. అదేవిధంగా శ్మశానవాటికకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం, లోపల లైటింగ్ లేకపోవడం వల్ల రాత్రి సమయంలో దహన సంస్కారాలు నిర్వహించడం కష్టంగా మారిందని చెప్పారు. దొంగల బెడదతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని కూడా తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కమిటీ సభ్యులు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించగా, ఆయన వెంటనే స్పందించి కేవలం 15 రోజుల్లోనే రూ.1.72 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు తెలిపారు.



# అబద్దాల అంబాసిడర్ ఉద్యమ ద్రోహి తో మలినమైన నడిగడ్డ

### అబద్దాల మాటలతో... అభివృద్ధి గడ్డ మలినం అయింది

### అభివృద్ధి ప్రదాతలతో సాధ్యం అయింది అయిల్ ఫామ్ ఫ్యాక్టరి

### ఫ్యాక్టరీ సభా స్థలి వద్ద పాలభిషేకం చేసి శుద్ధి చేసిన బి ఆర్ ఎస్ వి నేతలు

### కృతజ్ఞతజ్ఞత గా కెసిఆర్, హరీష్ రావు చిత్ర పటాలకు పాలభిషేకం చేసిన బి ఆర్ ఎస్ నేతలు

**అక్షర కలం సిద్దిపేట మార్చి 23:**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వద్ద బీఆర్ఎస్వి నాయకులు నిరసన కార్యక్రమం



నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేటకు నిధులు విడుదల చేయకుండా, అబద్ధాలతో జిల్లా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్వి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, పట్టణ సమన్వయ కర్త ఇరుగంటి రమేష్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం సీఎం సభాస్థలిని శుద్ధి చేసే కార్యక్రమం చేపట్టారు. అయితే భారీగా మోహరించిన పోలీసులు నాయకులను సభా ప్రాంగణంలోకిఅనుమతించకుండా అడ్డుకున్నారు. నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే కెసిఆర్, హరీష్ రావు కృషి వల్ల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ స్థాపించబడిందని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కేవలం ప్రారంభోత్సవానికి మాత్రమే వచ్చారని, కానీ ఎటువంటి కొత్త నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ స్ వి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి, నంగునూర్ మండల సమన్వయకర్త తప్పేట పర్శరాములు,దాసరి రమేష్,రంగు చింటు,మం డి గపూర్, కిరణ్ గౌడ్, ఇరుగంటి రమేష్,పెర్క మధు,అనిల్ రెడ్డి, శ్రవణ్ గౌడ్,మద్దూరి రాజు,సంపంగి శ్రీకాంత్, రజినీకాంత్,నాగరాజు యాదవ్, లక్ష్మీ ప్రభాకర్, బింగి విజయ్,రాజు, చిలపూర్ కొరివి తిరుపతి, సుందు పర్శరాములు, సారయ్య,భాను, సాయి,చింటు గౌడ్, అరవింద్ , సోహెల్, చిన్న,ఆకుల రాజు, వంశీ,శ్రీను,రాజు,కుమార్, బాల్ రాజు పాల్గొన్నారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మడత వెంకట్ గౌడ్.



**అక్షర కలం / ఇల్లెందు.**

రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడోసారి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు జరిగిన అన్యాయంపై బీసీ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా కార్యక్రమంలో ఇల్లందుకు చెందిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ పాల్గొని తన నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పంపిన ప్రకటనలో బీసీ పేద కులాల అభివృద్ధికి ఎలాంటి కొత్త పథకాలు కేటాయించలేదని, ప్రతి సంవత్సరానికి బీసీ అభివృద్ధి కోసం 20వేల కోట్లను కేటాయిస్తామని కామారెడ్డి డెక్లరేషన్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ అగ్ర నాయకత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్లో బిసి లకు తీరని ద్రోహం చేసిందని ఆయన విమర్శించారు. బడ్జెట్లో అతి తక్కువ కేటాయించి అమలులో అందులో 10 పైసల వంతు ఖర్చు చేసి చేతులు దులుపుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఈ విధానాన్ని మార్చుకొని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాల వారికి సరి అయిన వ్యక్తిగత అభివృద్ధి కోసం నిధులను కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై బిసి కులాల బహుజనులకు చైతన్య పరుస్తామని ఆయన తెలిపారు.

# దళారుల పాలు కాకుండా నేరుగా భద్రగిరి మార్ట్ కి కలెక్టర్. అంకిత్,

**అక్షర కలం /భద్రాచలం**



ఆదివాసి ఎస్ హెచ్ జిమహిళలకు, చిన్నతరహాపరిశ్రమలునెలకొల్పుకుని జీవనోపాధి పొందుతున్నమహిళలకు మరియు గిరిజన రైతులకు భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేసి వారు తయారు చేసిన నిత్యవసర సరుకులు మధ్య దళారుల పాలు కాకుండా నేరుగా భద్రగిరి మార్ట్ లో అందించేలా అవకాశంఇవ్వడంచాలాసంతోషకరమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత అన్నారు. సోమవారం నాడు భద్రాచలం పట్టణంలోని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న భద్రగిరి మార్ట్ ను ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి ఆయన పరిశీలించారు.మార్ట్ లోని అన్ని నిత్యవసర సరుకులు మరియు ఆర్గానిక్ సంబంధించిన వివిధ రకాల పిండి పదార్థాలు తృణధాన్యాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకున్న గిరిజన రైతులకు మహిళలకు ఎస్సిహెచ్జి గ్రూపులకు వారి వ్యాపారాన్ని సక్రమమైనపద్ధతిలోనడుపుకోవడ ానికిమంచిఅవకాశమని,వాం ుతయారు చేసేప్రతినిత్యవసరసరుకులునాణ్యతగా మరియు మన్నికంగా ఉన్నవి తప్పనిసరిగా భద్రగిరి మార్ట్ లోఅందించివ్యాపారాన్నివిస్తరించుకోవాలని అన్నారు.వినియోగదారులు తప్పనిసరిగా భద్రగిరి మార్ట్ ను సందర్శించి పూర్తిగా ఆర్గానిక్ ఎటువంటి కల్తీ లేకుండా తయారుచేసిన వివిధ రకాల నిత్యవసర సరుకులను సరసమైన ధరలకు లభిస్తున్న వాటిని కొనుగోలు చేసి గిరిజన మహిళలకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో భద్రగిరి మార్ట్ లో గిరిజన మహిళలు ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు గిరిజన రైతులు సరఫరా చేస్తున్న ఇప్పపువ్వు లడ్డులు,బర్ఫీ,చాక్లెట్లు, కరక్కాయ పౌడర్,కారంపొడి పాకెట్లు,తేనె,మిల్లెట్ బిస్కెట్లు, గానుగతవు తయారుచేసిన నూనెలు, గృహ అవసరాలకు అవసరం పడే ఆహార పదార్థాలు బియ్యం,వివిధ రకాల పప్పు దినుసులు,బొబ్బర్లు,నువ్వులు, కొర్రలు సజ్జలతో పాటు అన్ని రకాల సరుకులు లభించేలా భద్రగిరి మార్టులో అందుబాటులో ఉంచామని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,ఏపీవో పవర్ వేణు,పీవీటీజి అధికారి గన్యా, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఏ సి ఎం ఓ రమేష్,డి ఈ హరీష్,ఏవో రాంబాబు,డీఎస్ఓ ప్రభాకర్రావు,జేడీఎంహరికృష్ణ,తాసిల్దార్ ధనియాల.వెంకటేశ్వర్లు,జిసిసి మేనేజర్ జయరాజ్ ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు .. కలెక్టర్. అంకిత్,

**అక్షర కలం /భద్రాచలం**

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవమునకు వివిధ సెక్టార్లలో విధులు నిర్వహించే అధికారులు ఇరవై ఆరో వ తేదీన ఉదయం తొమ్మిది గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేసి తమ వీధులకు నియమించిన సిబ్బందిని వారికి అప్పగించిన పనులను సక్రమంగా నిర్వహించేలా చూసుకోవాలని,నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం నాడు



భద్రాచలంలోనిశ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవము జరుగు మిథిలా స్టేడియంలో వివిధ సెక్టార్ల విధులు కేటాయించబడిన లైజన్ ఆఫీసర్లు, సెక్టోరియల్ ఆఫీసర్లు వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్లలోడ్యూటీలుకేటాయించబడిన అధికారులు 26వ తేదీ ఉదయం 9 గంటల వరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేసి మీకు కేటాయించబడిన సెక్టార్లను పరిశీలించుకొని మీయొక్క సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా భక్తులు మరియు వీఐపీలు,వీవీఐపీలకు బసచేసే గెస్ట్ హౌస్ లకు నియమించబడ్డ సెక్టరల్ ఆఫీసర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సక్రమంగా ఉన్నది లేనిది ముందుగానే చూసుకొవాలని, కళ్యాణం మరియు పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే ప్రముఖులతో పాటు భక్తులు కూర్చునే విధంగా చూడాలని,వృద్ధులు,చిన్నపిల్లలు, మహిళలు,సీనియర్ సిటిజన్లను, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు పోలీస్ సహకారం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గరలో ఉన్న వైద్య శిబిరానికి తరలించి వైద్య చికిత్సలు చేయించాలని అన్నారు.వీఐపీలు వివిఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా ఏమైనా గొడవలకు దిగితే పోలీస్ సహకారం తీసుకొని గొడవలు కాకుండా చూడాలని, దేవుని దగ్గర అందరం సమానమే అని వారికి నచ్చ చెప్పాలని అన్నారు.ఏమైనా సమస్య ఉంటే వెంటనే వాకిటాకిల ద్వారా కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని అన్నారు.ముఖ్యంగా ఇరవై ఏడో వ తేదీన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,28 వ తారీకు పట్టాభిషేకం కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు అందజేయడానికి వస్తున్నందున, కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని ఈ కార్యక్రమంలో మృనాల్ శ్రేష్ట,శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ,ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్,డి ఆర్ డి ఓ విద్యాచందన,వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం జరిగింది

## దిండిగాల రాజేందర్, సుదర్శనం రంగనాథ్. కాంగ్రెస్ ప్రభుత్వ మూడో రాష్ట్ర బడ్జెట్లో సైతం బీసీలకు శఠ గోపం.



**అక్షర కలం / ఇల్లందు.**

కాంగ్రెస్ ప్రభుత్వం 2026-- 2027 ఆర్థిక బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం చేసిందని, మోసం చేసిందని శఠ గోపం పెట్టిందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, జీబీకేఎస్ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ సుదర్శనం రంగనాథ్ అన్నారు. ఇల్లందు జెకెలోని బిర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జబ్బార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దిండిగాల రాజేందర్ సుదర్శనం రంగనాద్ లు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లేరేషన్లో కాంగ్రెస్ అగ్ర నాయకత్వం బీసీల అభివృద్ధికి, సంక్షేమానికి సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలకు లక్ష కేటాయిస్తామని పేర్కొన్నారని కేవలం నేటి మూడవ బడ్జెట్లో సహితం బీసీలకు 20 వేల కోట్లకు బదులుగా 12,511 కేటాయించి బీసీలకు తీరని అన్యాయం చేశారని దిండిగాల రాజేందర్ సుదర్శనం రంగనాథ్ వాపోయారు. బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో బిసి లకు సుమారు 44 వేల 90 కోట్లు కేటాయించి 26వే ల ,44 కోట్లను ఖర్చు పెట్టిందని 59% బీసీల ఖర్చు పెట్టారని వారు తెలిపారు. సుమారు రెండు సంవత్సరముల నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి 20వేల కోట్ల చొప్పున రెండు సంవత్సరాలకు 40 వేలపైగా కోట్లు కేటాయించవలసి ఉండగా గత సంవత్సరం పోయిన సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీ లకు 5వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. బీసీ పేద కులాలకు బహుజనులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ అతి తక్కువగా కేటాయించి, అందులో పావుభాగం ఖర్చు చేసి బీసీల పట్ల నిర్లక్ష్య భావం చూపుతున్నారని వారు అన్నారు. రాష్ట్రంలో బీసీ అన్ని కులాల వారికి 21 కార్పోరేషన్లు ఉండగా ఆ కార్పోరేషన్లకు నిధులను కేటాయించకుండా గుండు సున్నా చేశారన్నారు. ఇటీవల గీత కార్మికులకు ఒకే ఒక కార్పొరేషన్ ద్వారా 17 కోట్లు కేటాయించి మిగతా 20 బీసీ బహుజనుల కార్పోరేషన్ల కు ఒక పైసా కేటాయించకపోవడం శోచనీయమన్నారు. సంక్షేమ పథకాల ఆశ చూపించి బిసి కుటుంబాల యువతకు వ్యక్తిగత అభివృద్ధికి శఠ గోపం పెడుతున్నారని వారు విమర్శించారు. సమాజంలో 55% పైగా బీసీ కుటుంబాలు ఉండగా వారి అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎంగిలి మెతుకులు విసిరేసినట్టుగా సంక్షేమ పథకాల ఆశ చూపిస్తే సరిపోతుందని భావిస్తున్నారని, ఈ విధం సమంజసం కాదన్నారు. బీసీలవల్లే అధికారంలోకి వచ్చిందని పేర్కొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు గెలుపు కాదని బీసీల సత్తా ఏమిటో 2029 అసెంబ్లీ ఎన్నికలలో చూపిస్తారని వారు పేర్కొన్నారు. 2024--2025 బడ్జెట్లో బీసీలకు 20 వేల కోట్లు కేటాయిస్తామని హామీనిచ్చి 9,200 మాత్రమే కేటాయించి అందులో 2వేల 80కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, 2025 ---2026 బడ్జెట్లో బీసీలకు 20,వేల కోట్లకు బదులు 11,400 కేటాయించి 300 కోట్లను మాత్రమే ఖర్చు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొంటూ సమాజంలో 55% పైగా ఉన్న బీసీ కుటుంబాలను ఇంత ఘోరంగా మోసానికి అన్యాయానికి గురి చేశారని ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లి అవగాహన కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే విధంగా అన్ని కుల సంఘాలను కలుపుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. చేతివృత్తులను చేసుకొని బ్రతికే కుటుంబాల ను కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందని, బీసీ బందు ఊసే లేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలని వారు కోరారు. సిరిసిల్లలో చేతివృత్తుల వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అన్ని కులాల వారిని వంచించి మోసం మాటలు చెప్పి అధికారం చెలాయిస్తున్నారని, ఇది ఇంకా ఎంతో కాలం కొనసాగదని బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని, బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకత్వం కెసిఆర్ కేటీఆర్ బీసీ కుటుంబాలకు జరిగిన అన్యాయంపై పోరాటం చేసేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. బీసీలకు బడ్జెట్ కేటాయించి అమలుపరిస్తే తమ పదవులను లాక్కుంటారని భయపడుతూ బీసీలను అన్యాయం చేస్తున్నారని ఈ బీసీల ఆవేదనను రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తగిన విధంగా స్పష్టం చేస్తారని, వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలితా శారద, జెకె శ్రీను, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, సీనియర్ నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, గిన్నారపు రాజేష్, కృష్ణయ్య, ఎస్.కె చాంద్ పాషా, పాషా, మూలగండ్ల ఉపేందర్, హరి ప్రసాద్, నీలం రాజశేఖర్, మునగంటి శివ, ఎస్ కే ఘాజి, కుంట ఉపేందర్, మహిళా నాయకురాలు నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందాలి .. ఐటీడిఎ పిఓ. బి.రాహుల్,



**అక్షర కలం /భద్రాచలం**

వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వివిధ వ్యక్తిగత సమస్యలు మరియు ప్రభుత్వంప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి గిరిజన దర్బార్ లో దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన కుటుంబాలకు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా యూనిట్అధికారులుకృషిచేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిబి.రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన దర్బార్ ప్రారంభానికి ముందు సంబంధిత యూనిట్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశంనిర్వహించినఅనంతరం,వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యలగురించిఅర్జీలుసమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకుప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలోపోడుభూములసమస్యలు,పోడు భూముల పట్టాల కొరకు, పోడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు భూసమస్యలు,వ్యక్తిగతసమస్యలు,జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాల కొరకు,వ్యవసాయ భూములకు కరెంటు మోటార్లు ఇప్పించుటకొరకు,గిరిజనగ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించు కోవడానికి జీవన భృతి కల్పించుట కొరకు,సోలార్ ద్వారా విద్యుత్ కనెక్షన్ఇప్పించుటకొరకు,వ్యవసాయంనకునీటివసతికల్పించుకోవడానికిబోర్లుతవ్వించుకోవడానికిఅనుమతికొరకు,నూతనంగా ఇసుక సొసైటీలు మరియు మత్య సొసైటీలుఏర్పాటుకొరకు,వృద్ధాప్యపు,వితంతు,ఒంటరి మహిళల పెన్షన్ ఇప్పించుట కొరకు,ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వృత్యంతర శిక్షణలు ఇప్పించుటకొరకు,దీర్ఘకాలిక వ్యాధులకువైద్యంచేయించుకోవడానికిఆర్థికసహాయంఅందించడంకొరకు,గిరిజనగ్రామాలలోనెలకొన్నసమస్యలుపరిష్కరించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు.గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు తో పాటు ఆన్లైన్ చేయించి,అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏడిఎంహెచ్ఓ సైదులు,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఏవోసున్నం.రాంబాబు,ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ల లక్ష్మీనారాయణ,డి టి ఎల్ టి ఆర్ నాగేశ్వరరావు,మేనేజర్ ఆదినారాయణ,ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి,ఏవో నరేందర్,హెచ్ ఈ ఓ లింగ నాయక్ మరియు వివిధ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తిని చాటుదాం ..

**కాంపాటి పృధ్వీ, పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు, ఎన్ వి రాకేష్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ..**

**అక్షర కలం/ పినపాక.**



గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో అమరుల యాదిలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ), ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలు మూడు రోజులపాటు మార్చి 23, 24, 25 తేదీల్లో నిర్వహిస్తున్న స్ఫూర్తి యాత్ర ప్రారంభమైందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వీ, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షు లు ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో సామ్రాజ్య వాద అమెరికా యుద్ధోన్మాద చర్యలు నిరసిస్తూ,భారత్ అమెరికాతో చమురు వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, ఇరాన్ పై అమెరికా ఇజ్రాయెల్ దాడులను ఆపాలని,ప్రపంచ శాంతిని వెలుగెత్తి చాటుతూ ఐక్యంగా పోరాడాలన్నారు. విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. ప్రతీయేటా 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని,ఐదేళ్లలో రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యా కమిషన్ సిఫారసులను పునః పరిశీలించాలని కోరారు. గంజాయి,డ్రగ్స్ నియంత్రించా లని కోరారు.నేటికీ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖుదేవ్ లు అమరులై 95 ఏండ్లు కావొస్తుందనీ,నేటి వారి మార్గం అనుసరణీయమని అన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై కొట్లాడాలన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి శాంతారావు,పివైఎల్ జిల్లా అధ్యక్షులు పి.మంగన్న, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బి. వీరభద్రం,జిల్లా కార్యదర్శి మునిగెల శివప్రశాంత్,పివైఎల్ మండల కార్యదర్శి శ్రావణ్, పిడిఎస్ యూ జిల్లా నాయకు లు శ్రావణి,వాసు,అఖిల్, పివైఎల్ నాయకులు కుంజ ధర్మరాజు,వాగబోయిన మోహన్ రావు, పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో భగత్ సింగ్ వర్ధంతి.

**అక్షర కలం/ పినపాక.**

భరతమాత ముద్దుబిడ్డ విప్లవ వీరుడు భగత్ సింగ్ తొంభై ఐదవ వర్ధంతి వేడుకలు మణుగూరు సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస పాఠశా లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్, రాజగురు దేవ్ సింగ్ చి త్రపటా లకు పూలమా లలు వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ స్వేచ్ఛ స్వాతంత్రం కొరకు ఉరి తాడును ముద్దాడిన భగత్ సింగ్,రాజ్ గురు సుఖదేవ్,ల అమరత్వం చరస్మర ణీయ మన్నారు.స్వాతంత్ర సమరంలో యువతకు మార్గదర్శకులుగా నిలిచిన భగత్ సింగ్ ఆయన అనుచరుల ఆశయాలు నేటి యువతకు ఆదర్శం అన్నారు. సామాజిక న్యాయం,లౌకిక త్వం,సమానత్వం కోసం పోరాడిన భగత్ సింగ్ త్యాగం భారత యువతకు స్ఫూర్తిని స్తుందనీ తెలిపారు.అనంతరం చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏనిక పవన్ కుమార్, పాఠశాల అధ్యాపకులు సువాసిని దేవి,, కుమారి, సుజాత, రాధా తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లను అభినందించిన పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

వివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుళ్లుగా బాధ్యతలు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు బదిలీపై వెళ్తున్న సిహెచ్.రవీంద్రనాథ్, పి.ప్రకాశరావు,జి.శ్రీనివాస్,పి.కృష్ణమోహన్ రావు లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలిపారు.



# వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రిలో హజ్ యాత్రికులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించిన డాక్టర్స్ :



హైదరాబాద్ : మార్చి 23, ( అక్షర కలం న్యూస్ ):

హజ్ యాత్రకు వెళ్ళె యాత్రికులకు ఆరోగ్య జాగ్రత్తలో భాగంగా రంగారెడ్డి జీల్లాలోని యాత్రికులకు వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. జిజిహెచ్ మహేశ్వరం సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్, మరియు వనస్థలిపురం ఏహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ క్రృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఆరోగ్య పరిక్షల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ మీడియాతో మాట్లాడుతూ, 45 రోజుల హజ్ యాత్రకు వెళ్ళేవారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలమేరకు ఈ ఆరోగ్య పరిక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఆరోగ్య పరిక్షలలో భాగంగా యాత్రికులకు ఇన్ ఫ్లేంజా వ్యాక్సిన్ తో పాటు బిపి, షుగర్, ఈసీజీ, ఎక్సరే స్కానింగ్ తదితర పరిక్షలు దాదాపు 35 మందికి నిర్వహించామన్నారు. అందులో 25 మందికి టికాలు వేయడం జరిగిందన్నారు. ఈ ఆరోగ్య పరిక్షలు ఈ నెల 23 నుండి 31 మార్చి వరకు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జనరల్ మెడిసిన్ ప్రొఫేసర్ డాక్టర్ అనిల్ కుమార్, పల్మోనాలజీ సీనియర్ రెసిడెంట్ డాక్టర్ అఖిల, డాక్టర్ రష్మి గైనిక్, డాక్టర్ శ్వేత పిడియాట్రిక్స్ నర్సులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి...

## అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు.సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన నడ్డి చందు తనకు లంగ్ క్యాన్సర్ వచ్చిందని, వైద్య చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన డి. చిన్న వెంకయ్య సర్వే నెంబర్ 175/ఘ లో వారసత్వ భూమి 17 ఎకరాల 30 గుంటల భూమి ఉందని, అందులో 7 ఎకరాల 3 గుంటల భూమి కొందరు ఆక్రమించుకున్నారని, దీనిని విచారించి, వారసత్వ హక్కులను పరిశీలించి తమ భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తగుచర్యలు తీసుకోవాలని కామేపల్లి తహసీల్దార్ ను ఆదేశించారు. . ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన పొందే.వీరయ్య,

అక్షర కలం /భద్రాచలం



దుమ్ముగూడెం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కల్లూరి.బుచ్చమ్మ,మరియు కల్లూరి. వెంకటమ్మ,ఇల్లులు నిన్న జరిగిన అగ్నిప్రమాదంలోపూర్తిగాకాలిపోవడంత ోవారికుటుంబాలునిరాశ్రయులయ్యారు.ఈవిషయా న్నితెలుసుకున్న గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం. వీరయ్య,ఈ రోజు రామచంద్రపురం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అగ్నిప్రమాదంలో జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం బాధిత కుటుంబాలకు పది వేల రూపాయలుఆర్థికసహాయ ంఅందజేశారు.ఈసందర్భంగావారికుటుంబాల కిఅన్నివిధాలుగాఅండగాఉంటామని,అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల పార్టీ అధ్యక్షులు వీరమాచినేని.వినీల్, తెల్లం.హరికృష్ణ,సర్పంచ్ తుర్రం.రవి, సందీప్ రెడ్డి,బత్తుల.రమేష్, భద్రాచలం నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు,కొల్లా పూడి.వరుణ్, తదితర నాయకులు,కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలోగ్రామస్తులు పాల్గొన్నారు.

# గర్భవతులకు మెరుగైన సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 23 :

మాత శిశు ఆరోగ్య కేంద్రంలో సహజ ప్రసవాలు సంఖ్యను పెంచుతూ గర్భవతులకు మెరుగైన సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు.సోమవారం జిల్లాలోని గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి గర్భిణీ స్త్రీలకు అందించే వైద్య సేవలను





క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద గర్భిణీ స్త్రీలకు మంచి వైద్యం అందించడం కోసం ఆసుపత్రి భవనంతో పాటు అన్ని రకాల సదుపాయాలను కల్పించిందని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోనీ డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ సిబ్బంది ప్రతి ఒక్కరు గర్భిణీలకు ఓపికగా వైద్యం చెయ్యాలని ఆదేశించారు. ఆసుపత్రి లోపల అన్ని వార్డులు కలియ తిరిగారు. అప్పుడే పుట్టిన పిల్లలకు టీకాలను సక్రమంగా అందించాలని వార్డులలో గర్భిణీ స్త్రీ, పుట్టిన బిడ్డలకు మంచి వైద్యం అందించాలని ఆదేశించారు.గర్భిణీ స్త్రీలలో మనో ధైర్యం నింపుతూ మంచి ఆహారపు నియమాలు, సహజ ప్రసవాలు జరిగేలా యోగ లాంటి కొన్ని యాక్టివిటీస్ తెలుపాలని డాక్టర్ లకు సూచించారు. సహజ ప్రసవాలు పెంచాలని తప్పనిసరి పరిస్థితిలో మాత్రమే ఆపరేషన్ చెయ్యాలని తెలిపారు. ఆసుపత్రిలో కొంత మంది డాక్టర్లు ఇతర సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని వారి పనితీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ డాక్టర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు పై అధికారి అనుమతి లేనిదే సెలవు తీసుకోవద్దని తప్పనిసరిగా ఆసుపత్రిలో లీవ్ లెటర్ పెట్టాలని తెలిపారు.

# ప్రమాదకరంగా తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్

## ప్రమాదం జరిగితే బాధ్యులెవరు?

## వాహనాల రాకపోకలకు ఇబ్బంది





మేడ్చల్, మార్చి 23 (అక్షరకలం):

గత కొద్దిరోజులుగా ప్రమాదకరంగా సిసి రోడ్డుపై తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వలన మైసమ్మ గూడా లోని స్థానికులు, హాస్టల్లో ఉండే విద్యార్థులు, వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. మేడ్చల్ సర్కిల్ పరిధి గుండ్లపోచంపల్లి డివిజన్ లోని మైసమ్మగుడలో సీసీ రోడ్డుపై తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. మైసమ్మగుడలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుండి పోచమ్మ ఆలయానికి వెళ్ళే దారిలో సీసీ రోడ్డుపై తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వల్ల ఆ దారిలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. ఆ దారిగుండా రెండు మ్యాన్ హోల్స్ తెరిచి ఉన్నాయి. దీంతో వాటి నుండి తీవ్రమైన దుర్వాసన వెలువడుతుండడంతో ఆ దారిలో వెళ్లే ప్రయాణికులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వల్ల రాత్రి సమయాల్లో వాహనదారులు, పాదచారులకు ప్రమాదాలు సంభవించే అవకాశాలున్నాయి. గత కొన్ని రోజులుగా మ్యాన్ హోల్స్ తెరిచి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎరుకైన దారులతో ఇబ్బంది పడుతున్న మైసమ్మగుడా వాసులు సీసీ రోడ్లపై తెరిచి ఉంచిన మ్యాన్ హోల్స్ వల్ల అదనపు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో మాత్రం విఫలమవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి సదరు మ్యాన్ హోల్స్ కు మరమ్మతులు చేపట్టి సరిచేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

# ఆదివాసి గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

## తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డా జస్టిస్ షమీమ్ అక్తర్





అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 23:

ఆదివాసి గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ తెలిపారు. సోమవారం జిల్లాలోని జన్నారం మండల పరిధిలో ఆదివాసీ గిరిజనులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్య, వైద్య సేవలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి కల్పిస్తున్న సదుపాయాలు, తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడ ముఖ్యమే అని, విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ప్రతి రోజు పాఠశాలలో క్రీడలు ఒక భాగంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యా బోధన తీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో 10వ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలోని రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి ఆరోగ్య స్థితిగతులు, ఇతర వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాల బలోపేతం దిశగా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. కవ్వాల్ వెదురు ఉత్పత్తులు, శిక్షణ కేంద్రాన్ని సందర్శించి శిక్షణ కేంద్రంలో తయారు చేసిన రకరకాల వెదురు ఉత్పత్తులను పరిశీలించారు. అడవిలో లభించే వనరులను వినియోగించుకుని వెదురు ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించి అభివృద్ధి చెందేలా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. జన్నారం మండలంలోని ఆదివాసి గిరిజనులు అడవిలో దొరికే వెదురు, తునికాకు, ఇప్పపువ్వు తదితర వాటిపై ఆధారపడి జీవిస్తున్నారని, జీవనోపాధిని కల్పిస్తూ వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జన్నారం పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, జన్నారం ఆరోగ్య కేంద్రంలో త్రాగునీరు, వీల్ చైర్, ఇతర సౌకర్యాలపై టిపిసిసి రాష్ట్ర ప్రతినిధి, జన్నారం మండలంలో కోతుల బెడదను తొలగించాలని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ జన్నారం అభివృద్ధి కమిటీ ప్రతినిధులు వినతి పత్రాలు అందజేశారు. జన్నారం మండల కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సబ్బండ కులాల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, మంచిర్యాల డిటిడిఓ రమాదేవి, ఏటీడీఓ సురేష్, ఇన్చార్జి తహశీల్దార్ నేరెళ్ల రామ్మోహన్, గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీరాజం, ప్రిన్సిపల్ రామస్వామి, ఉపాధ్యాయులు కాంతారావు, ప్రభుత్వ వైద్యాధికారులు ఉమాశ్రీ, లక్ష్మి, పోలీస్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 23:

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన రాపల్లి పరమేష్ తాను పంబాల ఎస్సి కులానికి చెందిన వాడను అని, తనకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కులగణన ప్రకారం గ్రూప్ 1 ఎస్సి పంబాలగా కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన మునిగంటి భాస్కరాచారి తాను ఆర్ అండ్ ఆర్ పాలసీ క్రింద ప్రభుత్వం కేటాయించిన భూమిని సదరు యజమాని వద్ద నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దస్తావేజు ద్వారా కొనుగోలు చేశానని, తన అవసరాల నిమిత్తం విక్రయిస్తుండగా సదరు భూమి నిషేధిత జాబితాలో ఉందని తెలుపుతూ పెండింగ్ నెంబర్ జారీ చేశారని, తాను ఇట్టి ప్లాటును విక్రయించేందుకు ఎన్ఓసి జారీ చేయగలరని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన తేజ్ ప్రకాష్ అగర్వాల్ తన పట్టా పాస్ పుస్తకంలో సవరణ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, సవరణ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన నెల్కి వనజ తన తండ్రి పేరిట గల భూమిని తనకు తెలియకుండా పట్టా మార్పిడి చేయకూడదని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండల చుట్టుపక్కల గ్రామ రైతులు తాము సన్నరకం వడ్లను కొనుగోలు కేంద్రాలలో విక్రయించామని, బోనస్ డబ్బులను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన మార్త నారాయణ తన భూమిని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ మైన్ లో కోల్పోయానని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు పట్టణానికి చెందిన బాల లింగయ్య మంచిర్యాల సీనియర్ సివిల్ కోర్టులో కొనసాగుతున్న వ్యవసాయ భూములకు సంబంధించి రైతు బంధు, పంట రుణాలను నిలుపుదల చేసి మంజూరు చేసిన వాటిని రికవరీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

సంగారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీ లో గల శ్రీ సాయి కృష్ణ హై స్కూల్‌లో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానం, హాల్ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భద్రతా చర్యలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లు పరీక్షా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేని వ్యక్తులను, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించ రాదని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

# అక్రమంగా కల్లు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గీత పారిశ్రామిక సహకార సంఘం బోర్పట్ల అధ్యక్షుడు సత్యా గౌడ్



**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**

హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో అక్రమంగా అమతుల్లేకుండా కల్లు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గీత పారిశ్రామిక సహకార సంఘం బోర్పట్ల అధ్యక్షుడు సత్య గౌడ్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అక్రమంగా కల్లు అమ్ముతున్న వ్యక్తులకు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘానికి ఇలాంటి సంబంధం లేదని అట్టి వ్యక్తులను టీ సి ఎస్ నుంచి తొలగించడం జరిగిందని తెలిపారు. ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. కావున సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకొని కల్లు దుకాణాన్ని మూసివేయాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్లకు శ్రీకారం...

### - గ్రామ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్

**కొల్చారం, మార్చి 23( అక్షర కలం):-**



కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్డు నిర్మాణ పనులు కోసం మూడు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని గ్రామ సర్పంచ్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు. సిసి రోడ్ పనులను సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. మూడు లక్షల నిధులు మంజూరు చేయడంపై సునీత రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోచయ్య, వార్డు సభ్యులు బాలమణి, మంగమ్మ సాయిలు, రాందాస్, నాగేందర్, నాయకులు గురు ప్రసాద్, ప్రశాంత్, ముదిరాజ్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన....- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు....

**మెదక్ /కొల్చారం మార్చి 23 (అక్షర కలం):-**



చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం రోజురోజుకు మరింత పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 23:**



10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, 10వ తరగతి వార్షిక పరీక్షల నిమిత్తం జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వెలుతురు, ఫ్యాన్లు, మూత్రశాలలు, అత్యవసర నిమిత్తం అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు చేయాలి...

### - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....

**మెదక్ /కొల్చారం మార్చి 23 (అక్షర కలం):-**




జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ, పౌర సరఫరా, అటవీ, శ్రీ శిశ సంక్షేమ శాఖలు అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నాహాలు చేయాలని అధికారులు ఆదేశించారు. ఏప్రిల్ 15 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. యాసంగి (రబీ) లో 4,45,466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని స్వీకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెదక్ జిల్లాలో వన మహోత్సవంలో కార్యక్రమంలో లక్ష్యంగా మొక్కలు నాటి వాటి సంరక్షించాల్సిన బాధ్యత అధికారుల ది అన్నారు. ఈ సంవత్సరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాకు 31.7 లక్షల మొక్కలు నాటాలని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పటిష్ట కార్యచరణ తో సిద్ధంగా ఉండాలన్నారు. జూలై మొదటి వారంలో ప్రారంభించే ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సరీలలో ఎక్కడెక్కడ మొక్కలు లభ్యమవుతాయి ఏ ఏ మొక్కలు నాటాల్సి ఉంటుంది అలాగే 2027 టార్గెట్, 2028 లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిక అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. బాల్యవివాహాలు నిషేధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. తక్కువ బరువు, ఎత్తు కలిగిన చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. తక్కువ బరువు, ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి పరిత వెతిన సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి, ఇతర దరఖాస్తులను పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో బీసీలకు ‘మొండిచేయి’.. ఈసీఐఎల్ చౌరస్తాలో ‘తెలంగాణ రాజ్యాధికార పార్టీ’ ధ్వజం

### కామారెడ్డి డిక్లరేషన్ హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ సర్కార్

### ఏడాదికి రూ. 20,000 కోట్లు ఏమయ్యాయంటూ సుదగాని హరి శంకర్ గౌడ్ ప్రశ్న

### 42 శాతం రిజర్వేషన్ల కోసం పనగట్ల చక్రపాణి గౌడ్, సింగం అరుణ్ పటేల్ డిమాండ్

**ఉప్పల్, మార్చి 23(అక్షర కలం):**

తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ అంకెల గారడీ తప్ప సామాన్య ప్రజలకు, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గాలకు పైసా ప్రయోజనం లేని ‘అప్పుల బడ్జెట్’ అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీ ఆర్ పి) మేడ్చల్ జిల్లా నాయకులు ధ్వజమెత్తారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు సోమవారం కాప్రా సర్కిల్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తాలో జిల్లా పార్టీ అధ్యక్షులు పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించాయి. ప్లకార్డులు చేతబూని, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో చౌరస్తాను హోరెత్తించారు.

**బీసీలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీసీలకు ఇచ్చిన ‘కామారెడ్డి డిక్లరేషన్’ హామీలను బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో బీసీ సంక్షేమానికి ఏడాదికి రూ. 20,000 కోట్లు కేటాయిస్తామని గొప్పలు చెప్పిన పాలకులు, నేడు బడ్జెట్‌లో ఆ ఊసే ఎత్తకపోవడం బీసీలను దారుణంగా వంచించడమే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తామన్న హామీపై ప్రభుత్వం మౌనం వహించడం వెనుక అంతర్యమేమిటని ప్రశ్నించారు.

**42 శాతం రిజర్వేషన్లే మా లక్ష్యం**

జిల్లా పార్టీ అధ్యక్షులు పనగట్ల చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఇచ్చే మహాలక్ష్మి పథకానికి, నిరుద్యోగ భృతికి తగిన నిధులు కేటాయించకపోవడం మోసపూరితమన్నారు. ఈ బడ్జెట్ బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని విమర్శించారు.

**ఉద్యమం ఉధృతం చేస్తాం**

ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని వీడి, సవరించిన బడ్జెట్‌లో బీసీలకు న్యాయం చేయాలని జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సింగం అరుణ్ పటేల్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ బడ్జెట్ కేవలం అప్పుల కుప్పగా మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్, జిల్లా పార్టీ అధ్యక్షులు పనగట్ల చక్రపాణి గౌడ్, జిల్లా యువత అధ్యక్షులు సింగం అరుణ్ పటేల్, మహిళా అధ్యక్షురాలు నీరుదు షాలిని, బయ్యా వెంకటేష్, ప్రవీణ్ కుమార్, అంబాల శ్రీనివాస్, అభిరామ్, కమలాకర్, మహేష్ గౌడ్, మచ్చ పాండు గౌడ్, దుర్గ ప్రసాద్, సుల్తాన, మహేందర్ యాదవ్, జి కృష్ణ కుమార్, బాసీద్, అనిల్, మారుతి శ్రీనివాస్, మురళి, బన్నాపురం నాగరాజు, నర్సింగ్ రావు, కాసుల నందం గౌడ్, అనూప్, శ్రీనాద్, జిల్లా పార్టీ నాయకులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955